RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 303 పేజీలు - 08 గురువారం 25 సెప్టెంబర్ 2025

## ఇందిరమ్మ లబ్ధిదారులకు నిధులు

**రూ. 1612.37 కోట్ల రూపాయల విడుదల**

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 24:** ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా లబ్ధిదారులకు రూ. 1612.37 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు- హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి.గౌతం తెలిపారు. అర్హులైన పేదలందరికీ సొంత ఇంటి వసతి కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదనీ, ఈ పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2.12 లక్షల ఇళ్ల పనులు ప్రారంభం కాగా, ఇంతవరకు సుమారు ఒక లక్షా యాభై వేలకు పైగా చెల్లింపులు చేసినట్లు- ఆయన బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటి నిర్మాణపు పనుల దశలను బట్టి లబ్ధిదారులకు విడతల వారీగా మొత్తం 5 లక్షల రూ.లను వారి ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నామని వివరించారు. లబ్ధిదారుల్లో ఎవరికైనా బిల్లు మొత్తం జమ కానిపక్షంలో, వారు తమ అక్కౌంట్ ఉన్న బ్యాంకుకు వెళ్లి ఆధార్ నెంబర్ ను ఖాతాకు అనుసంధానించుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12 వేల పైచిలుకు గ్రామాలు, సుమారు 4 వేల మున్సిపల్ వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల పనులు జోరుగా సాగుతున్నాయని, అనేక ప్రాంతాల్లో ప్రతినిత్యం ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. పూర్తి పారదర్శకమైన విధానంతో, అధునాతన టెక్నాలజీని వినియోగించు కుంటూ ప్రతి సోమవారం నాడు లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈ వారంలోనే రికార్డు స్థాయిలో 17 వేల ఇండ్ల పురోగతికి సంబంధి ంచిన బిల్లుల నిమిత్తం రూ.188.35 కోట్లను లబ్ధి దారులకు విడుదల చేసినట్లు ఆ ప్రకటనలో తెలిపారు.

## మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణం

● రూ 525.36 కోట్ల వ్యయంతో పనులు ● ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న మంత్రి పొంగులేటి



**తొలి అక్షరం/ఖమ్మం, సెప్టెంబర్24:** ఖమ్మం నగర ప్రజల వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారానికి రూ 525.36 కోట్ల వ్యయంతో మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని ప్రజా ప్రభుత్వం చేపట్టింది. తెలంగాణలో విద్య, వైద్యం, వ్యవసాయ మార్కెటింగ్, వర్తక, వ్యాపార రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఖమ్మం అగ్రగామిగా నిలుస్తుంది. అయితే ఖమ్మం నగరం మధ్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగు ప్రతి ఏటా వర్షాకాలంలో ఉదృతంగా పొంగి, పరిసర ప్రాంతాల ఇండ్లు, వర్తక , వ్యాపార సంస్థలు, పంటలు వరద ముంపునకు గురవుతున్నాయి. మారిన వాతావరణ మార్పుల ప్రభావం వల్ల వస్తున్న ఆకస్మిక వర్షాలు, క్లౌడ్ బస్ట్ లతో ప్రభుత్వ మౌళిక వసతులకు కూడా మిగతా2లో...

## గ్రూప్-1 విజేతలకు ఊరట




● పునఃమూల్యాంకన ఆదేశాలపై స్టే ● సింగిల్ జడ్జి ఉత్తర్వులు రద్దు చేసిన ధర్మాసనం ● అక్టోబర్ 16కు విచారణ వాయిదా


**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 24:** గ్రూప్-1 పరీక్షలను రద్దు చేయాలని సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు స్టే విధించింది. ఈ అంశంలో టీజీపీఎస్సీకి హైకోర్టులో ఊరట లభించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించింది. గ్రూప్-1 నియామకాలు చేపట్టుకోవచ్చని స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణను వచ్చేనెల 16కి వాయిదా వేసింది.గ్రూప్-1 తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్స్‌ను రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ తీర్పు వెలువరించింది. మెయిన్స్ జవాబు పత్రాలను 8 నెలల్లో పునఃమూల్యాంకనం చేయించాలని.. లేదంటే పరీక్షలను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పుపై టీజీపీఎస్సీ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసింది. దీనిపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. పిటిషన్ విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్ మిగతా2లో...

## విజయవాడలో ఉపరాష్ట్రపతి పర్యటన

● ఘనంగా స్వాగతం పలికిన గవర్నర్, చంద్రబాబు తదితరులు ● ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్న రాధాకృష్ణన్ ● పున్నమి ఘాట్‌లో విజయవాడ ఉత్సవ్‌కు హాజరు ● ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణ అంటూ కితాబు



**తొలి అక్షరం/విజయవాడ, సెప్టెంబర్ 24:** తొలిసారి విజయవాడకు వచ్చిన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ విజయవాడ కనక దుర్గమ్మను దర్శించుకున్నారు. బుధవారం ఇంద్రకీలాద్రి ఆలయానికి చేరుకున్న ఉపరాష్ట్రపతికి ఎండోమెంట్ కమిషనర్ సీహెచ్ రామచంద్ర మోహన్, మంత్రి పార్థసారథి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, మున్సిపల్ కమిషనర్ ధ్యాన్చంద్, బోర్ర గాంధీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ- సభ్యులను, మీడియా మిత్రులను కలిసి వైస్ ప్రెసిడెంట్ షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఆపై ఇంద్రకీలాద్రి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితుల చేత వేద ఆశీర్వచరం పొందారు. తరువాత అమ్మవారి మిగతా2లో...



## బీహార్ ఎన్నికలతో మోడీ పాలనకు ముగింపు

అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకుంటున్న ప్రజలు

నితీశ్ కుమార్‌ను భారంగా భావిస్తున్న బిజెపి

ఎన్‌డిఎలో తారాస్థాయికి అంతర్గత కలహాలు

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఖర్గే

**తొలి అక్షరం/పాట్నా, సెప్టెంబర్ 24:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అవినీతి పాలన ముగింపునకు నాంది పలుకుతాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. బిహార్ ప్రజలు బీజేపీ రెలిజియస్ పోలరైజేషన్‌పై ఏమాత్రం ఆసక్తిగా లేరని, అభివృద్ధి, సంక్షేమంతో కూడిన రాజకీయాలను కోరుకుంటున్నారని చెప్పారు. బిహార్‌లోని ఎన్డీయేలో అంతర్గత కలహాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నా యని, ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌ను ఒక భారంగా బీజేపీ భావిస్తోందని అన్నారు. మిగతా2లో...

## బీహార్‌కు కేంద్రం వరాల జల్లు

ఎన్నికల దృష్ట్యా పలు ప్రాజెక్టులకు ఆమోదం

రూ.6వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులు

దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 5023 ఎంబీబీఎస్ సీట్ల పెంపు: కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:** అసెంబ్లీ ఎన్నికల వేళ బిహార్‌పై కేంద్ర ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. రాష్ట్రంలో సుమారు రూ.6వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. దీంతో పాటు దేశవ్యాప్తంగా వైద్యవిద్య సీట్ల పెంపునకు కేంద్రం ఆమోద ముద్ర వేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ- సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలకు సంబంధించిన వివరాలను మిగతా2లో...

## గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా హైదరాబాద్

హెచ్‌సీఏ హెల్త్‌కేర్' సంస్థ జిసిసి ప్రారంభం

హైదరాబాద్‌లో సర్వీస్ ప్రారంభించిన శ్రీధర్ బాబు



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 24:** హైదరాబాద్‌ను 'గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్' సంస్థ గ్లోబల్ క్యాపబిలిటి- సెంటర్ (జీసీసీ)ను ఆయన రాయదుర్గంలో బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్ ప్రధానంగా అమెరికా, యూకేలలో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఈ సంస్థకు 190 ఆసుపత్రులు, 2,400 కేర్ సైట్లు- ఉన్నాయి. మొత్తం 3.16 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ ఫార్చ్యూన్ 100 కంపెనీ వార్షిక ఆదాయం మిగతా2లో...

## గిగ్ వర్కర్లకు ద్రోహం చేసిన కాంగ్రెస్

● ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పుడు మోసం ● వారి సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం ● గిగ్ వర్కర్లకు కెటిఆర్ భరోసా



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 24:** గిగ్ వర్కర్స్‌కు కాంగ్రెస్ పార్టీ తీరని ద్రోహం చేసిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ అన్నారు. అభయ హస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో గిగ్ వర్కర్స్ కోసం ప్రత్యేక డిక్లరేషన్ విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక వారిని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ యూనియన్ సభ్యులు బుధవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయడం లేదని అన్నారు. గిగ్ వర్కర్స్‌కు అండగా ఉంటామన్న కేటీఆర్... వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లు- గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ మిగతా2లో...

## బిసి రిజర్వేషన్లపై హైకోర్టులో పిటిషన్లు

● కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు

## లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా డిమాండ్

⏭ ఉద్రిక్తంగా మారిన ఆందోళన ⏭ పోలీస్ కాల్పుల్లో నలుగురు మృతి



**తొలి అక్షరం/శ్రీనగర్, సెప్టెంబర్ 24:** లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ లేహ్ నగరంలో చేపట్టిన నిరసన కార్యక్ర మాలు హింసాత్మకంగా మారాయి. ఆందోళన కారులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఘర్షణల్లో నలుగురు మృతి చెందారు. మరో 30 మందికి గాయాలైనట్లు అధికారులు వెల్లడించా రు. అయితే, పోలీసులు జరిపిన కాల్పుల్లోనే నలుగురు యువకులు మృతిచెందారని, గాయ పడిన వారి సంఖ్య ఎక్కువ ఉందని ఆందోళన కారులు ఆరోపించారు. లద్దాఖ్‌కు రాష్ట్ర హోదాతో పాటు- ఆరో షెడ్యూల్ పొడిగింపు డిమాండ్ చేస్తూ స్థానికంగా కొంతకాలంగా స్థానికంగా నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో సెప్టెంబర్ 10 నుంచి ఓ పదిహేను మంది ఆమరణ దీక్షకు దిగారు. ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా మారడంతో సెప్టెంబర్ 23 సాయంత్రం వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో లద్దాఖ్ అపెక్స్ బాడీ యువజన విభాగం తాజా నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే లేహ్ నగరంలో మిగతా2లో...

# విజయవాడలో ఉపరాష్ట్రపతి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

లడ్డూ ప్రసాదాన్ని, చిత్రపటాన్ని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు ఆలయ ఈవో అందజేశారు. తరవాత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి అయ్యాక తొలిసారి విజయవాడ పర్యటనకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణలాంటిది. ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకెళ్తోంది. విజయవాడ హాట్ సిటీ-.. కూల్ పీపుల్. ఇది అభివృద్ధి చెందిన గొప్ప నగరంగా మారాలి. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వికసిత్ ఆంధ్రప్రదేశ్ దిశగా దూసుకెళ్తోంది. ఈ పర్యటనను నా జీవితంలో మరిచిపోలేను. తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవి. ప్రజలందరికీ దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలి.. జై ఆంధ్రప్రదేశ్' అని ఉపరాష్ట్రపతి అన్నారు. అంతకుముందు విజయవాడ పర్యటన నిమిత్తం గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ఉపరాష్ట్రపతికి గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు నాయుడు స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి దుర్గమ్మ సన్నిధికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి బయలుదేరి విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొనున్నారు. మరోవైపు ఉపరాష్ట్రపతి దుర్గమ్మ దర్శనం నేపథ్యంలో ఆలయంలో వీఐపీ, వీవీఐపీ దర్శనాలు నిలుపుదల చేశారు.ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో బుధవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి 6 గంటల వరకు వీఐపీ దర్శనాలు రద్దు చేశారు. వీఐపీలు, వీవీఐపీలు తమకి సహకరించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు.

# బీహార్‌కు కేంద్రం వరాల జల్లు

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.బిహార్‌లో రైల్వేకు సంబంధించి రూ.2192 కోట్లతో భక్తియార్‌పుర్-రాజ్‌గిర్-తిలయ్యా డబ్లింగ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక సాహెబ్‌గంజ్-అరెరాజ్-బెతియా మధ్య రూ.3822 కోట్లతో 78.9 కి.మీ నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుతో రాజధాని పట్నా-బెతియా మధ్య కనెక్టివిటీ- మెరుగు పడుతుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. వీటితోపాటు- దేశీయ నౌకా నిర్మాణం, సముద్ర రంగాల పునరుజ్జీవనానికి కేంద్రం ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.69,725 కోట్ల ప్యాకేజీకి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైద్య కళాశాలలను బలోపేతం చేయడంలో భాగంగా కేంద్ర కేబినెట్ మరో నిర్ణయం తీసుకుంది. కొత్తగా 5వేల పీజీ సీట్లకు ఆమోదం తెలిపింది. వీటితోపాటు- కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం మూడో ఫేజ్ కింద 2028-29 నాటికి ఇప్పటికే ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 5023 ఎంబీబీఎస్ సీట్లను పెంచాలని నిర్ణయించింది. ఈ పథకం అమలుకు సంబంధించి కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పూర్తి మార్గదర్శకాలు జారీ చేయనుంది. దేశంలో పోస్ట్ గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ వైద్య విద్య సీట్లలో భారీ పెంపునకు కేంద్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. 5,023 ఎంబీబీఎస్ సీట్లను పెంచడానికి, ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడ్ కోసం సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఫలితంగా దేశంలో వైద్య విద్య సామర్థ్యాన్ని గణనీయంగా పెంచేందుకు వీలవుతుంది సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ 3వ దశ కింద ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడేషన్ ద్వారా 5,000 కొత్త పోస్ట్‌గ్రాడ్యుయేట్ సీట్లు-, 5,023 ఎంబీబీఎస్ సీట్లు- పెంచేందుకు ఆమోదం తెలిపింది. తాజా మార్పులతో దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్ సీట్లు- 1,18,190కి, పీజీ సీట్లు- 74,306కి చేరుకుంటాయి. మొత్తం రూ.15,034.50 కోట్ల బడ్జెట్ (2025-26 నుంచి 2028-29 వరకు)తో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తారు. ఇందులో కేంద్రం వాటా రూ.10,303.20 కోట్లు- కాగా.. రాష్ట్రాల వాటా రూ.4,731.30 కోట్లు. ఈ విస్తరణ వైద్యులు, స్పెషలిస్టుల సంఖ్యను పెంచి గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మెరుగుపరుస్తుంది. ఇది విద్యార్థులకు మరిన్ని వైద్య వృత్తి అవకాశాలు, ఉద్యోగాలు సృష్టించడంతోపాటు- భారతదేశాన్ని సరసమైన ఆరోగ్య సేవల గ్లోబల్ హబ్‌గా మార్చుతుంది. ఇప్పటికే దేశంలో 808 మెడికల్ కళాశాలలో 1,23,700 ఎంబీబీఎస్ సీట్లు- ఉన్నప్పటికీ, డిమాండ్‌కు తగ్గట్టు సామర్థం పెంచడం అవసరమని ప్రభుత్వం గుర్తించింది. ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ మార్పుల అమలుకు మార్గదర్శకాలు వెంటనే జారీ చేస్తుంది. ఈ నిర్ణయం యూనివర్సల్ హెల్త్ కవరేజ్ లక్ష్యాన్ని సాకారం చేస్తూ, దేశ ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేస్తుందని నిపుణులు అంటున్నారు.

# మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర నష్టం జరుగుతున్నది. పనులకు వెళ్ళిన వారు, ఇంటికి వచ్చి సామాన్లు, నిత్యావసరాలు సర్దుకునే వెసులుబాటు- లభించదు. దీనితో వందలాది కుటుంబాలు సర్వస్వం కోల్పోయి, కట్టు- బట్టలతో రోడ్డున పడుతున్నాయి. రోడ్లు ,విద్యుత్ స్తంబాలు, సబ్ స్టేషన్లు, పాఠశాల భవనాలు, తాగునీటి వసతు లు, పైపు లైన్లు , ఆరోగ్య కేంద్రాలు దెబ్బతింటు-న్నవి. రూరల్ మండలం లో పంటలు ముంపుకు గురవుతాయి. ఉదాహరణకు 2024 సెప్టెంబర్లో సంభవించిన క్లౌడ్ బస్ట్ తో మున్నేరుకు వచ్చిన ఆకస్మిక వరద ముంపుతో ప్రభుత్వ మౌలిక సదుపాయాలకు రూ. 757 కోట్ల నష్టం జరిగినట్లు- అధికారులు అంచనా వేశారు. వరద ముంపు ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి పర్యటించి, బాధిత కుటు-ంబాలను పరామర్శించారు. మున్నేరు వాగు రివిట్‌మెంట్ వాల్ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మున్నేరు వాగుకు 5,863 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం నుండి గరిష్టంగా 10 వేల క్యుమెక్స్ వరద ప్రవహిస్తుంది. ఖమ్మం నగరం మధ్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగుకు ఎడమ వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 379 క్యూమెక్స్ , కుడి వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 605 క్యూమెక్స్ వరద డిశ్చార్జ్ అవుతుంది. పరివాహక ప్రాంతం, నగరం నుంచి వచ్చే వరద గరిష్ట స్థాయిని దృష్టిలో ఉంచుకుని, మున్నేరు వాగుకు రెండు వైపుల సిమెంట్ కాంక్రీట్ రక్షణ గోడ పనులను ప్రభుత్వం మంజూరు చేసింది. మున్నేరు వాగు వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా రూ.525.36 కోట్ల వ్యయంతో మున్నేరు వాగు కు రెండు వైపుల నిర్మాణం పనులను 2024 మార్చి నెలలో ప్రారంభించారు. మున్నేరు వాగుకు రెండు వైపుల ఖమ్మం రూరల్ మండలంలో 8.5 కిలోమీటర్లు, ఖమ్మం అర్బన్ మండలంలో 8.5 కిలోమీటర్లు మొత్తం 17 కిలోమీటర్లు పొడవున 10-15 మీటర్ల ఎత్తున రి-టైనింగ్ వాల్ తో పాటు-, సర్వీసు రోడ్డు , డ్రైనేజ్ వ్యవస్థ సదుపాయంతో ప్రారంభించిన పనులు వేగంగా జరుగుతున్నాయి. పనుల నాణ్యతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నది. వరంగల్ కఒ÷ు నిపుణులతో పనుల ప్రమాణాలను తనిఖీ చేయిస్తున్నది. పనులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తున్నారు. ఖమ్మం అర్బన్ మండలంలో మల్లేమడుగు, దానవాయి గూడెం, బుర్హాన్ పురం, ఖమ్మం గ్రామాలు , ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి, గొల్లపాడు, గుడిమల్ల, గుర్రాలపాడు, ఏదులాపురం గ్రామాలకు చెందిన మొత్తం 245.12 ఎకరాల భూసేకరణలో 106.21 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది. 138.31 ఎకరాల పట్టా భూమిలో ఇప్పటివరకు 69.12 ఎకరాలను సేకరించడం జరిగింది. భూ సేకరణ పక్రియ వేగంగా జరుగుతున్నది. నిర్వాసితులకు పరిహారంతో పాటు-, ఇండ్ల స్థలాలు కేటాయించుటకు ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామంలో 139.27 ఎకరాల్లో లే-అవుట్ ను ప్రభుత్వం అభివృద్ది చేస్తున్నది. ఈ లే-అవుట్ నందు 1,666 కుటు-ంబాలకు ఇండ్ల స్థలాలు కేటాయించనున్నారు. అన్ని మౌలిక వసతులతో మోడల్ కాలనీగా ఇది అభివృద్ధి చెందుతుంది. మున్నేరు రీ-టైనింగ్ వాల్ పనులు పూర్తయితే, ఖమ్మం పురోభివృద్ధికి మైలు రాయిగా నిలుస్తుంది. దశాబ్దాల సమస్యను పరిష్కరించిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుంది.

# గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

70 బిలియన్ డాలర్లు అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఇలాంటి దిగ్గజ సంస్థ అమెరికా వెలుపల భారత్‌లో తన మొట్టమొదటి జీసీసీని ఏర్పాటు- చేసేందుకు తెలంగాణను ఎంచుకోవడం మనందరికీ గర్వకారణం అన్నారు. ఇది హైదరాబాద్‌కు ఉన్న ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ నైపుణ్యం కలిగిన మానవ వనరులకు నిదర్శనం అని పేర్కొన్నారు. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు- చేసిన ఈ కేంద్రంలో హెచ్ సీఏ హెల్త్ కేర్ 75 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 620 కోట్లు-) పెట్టుబడి పెట్టనుందని తెలిపారు. ఈ జీసీసీ కేవలం ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాకుండా ఆరోగ్య సంరక్షణలో నాణ్యత, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందన్నారు. ఐటీ-, స్లపై చైన్, ప్రొక్యూర్‌మెంట్, మానవ వనరులు, ఫైనాన్స్, అకౌంటింగ్ తదితర విభాగాల్లో ప్రస్తుతం 1200 మందికి, 2026 నాటికి 3 వేల మందికి కొత్తగా ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. హైదరాబాద్ గ్లోబల్ హెల్త్‌కేర్, ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ రంగాలకు ముఖద్వారంగా ఎదుగుతోందని, ప్రపంచ స్థాయి ఆసుపత్రులు, 800కు పైగా ఫార్మా కంపెనీలు, ప్రముఖ గ్లోబల్ లైఫ్ సైన్సెస్ జీసీసీలు, అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలతో గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా రూపాంతరం చెందుతోందని వివరించారు. అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూనే సరసమైన ఆరోగ్య సంరక్షణను ప్రపంచానికి అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్, ఐటీ- సలహాదారు సాయికృష్ణ, హెచ్ సీఏ హెల్త్ కేర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మైక్ మార్క్, గ్లోబల్ క్యాపబిలిటీ- సెంటర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎమిలీ డంకన్, హైదరాబాద్ సెంటర్ హెడ్, వైస్ ప్రెసిడెంట్ అతుల్ కపూర్ తదితరులు పాల్గొన్నారు. హెచ్ సి ఏ హెల్త్‌కేర్ ఓ ప్రముఖ అమెరికన్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రొవైడర్‌గా హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తుంది. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన ఈ కేపబిలిటీ- సెంటర్‌లో ఆర్టిఫిషియల్ ఇం-టె-లిజెన్స్ , మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, అనలిటిక్స్ రంగాలలో ప్రతిభావంతులను తీర్చిదిద్దడంపై దృష్టి సారించనుంది. కాగా జీసీసీ, హెచ్ సి ఏ హెల్త్‌కేర్ కెపబిలిటీ- సెంటర్ గ్లోబల్ ఆపరేషన్స్‌కు కీలకమైన హబ్‌గా పని చేస్తుంది. టెక్నలాజికల్ ఆవిష్కరణలను ప్రోత్సహించి అధిక నాణ్యత గల హెల్త్‌కేర్ అందించేందుకు ఈ సెంటర్ దన్నుగా పని చేయనుంది. 2025 చివరి నాటికి హెచ్‌సీఏ హెల్త్ కేర్ గ్లోబర్ కేపబిలిటీ- సెంటర్ హైదరాబాద్‌లో 75 మిలియన్ డాలర్ల పెట్టుబడి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఒక్క ఏడాదిలోనే 1,200 మందికి ఉద్యోగ అవకాశాలు 2026 నాటికి మరో 3 వేల మందికి జాబ్స్ రానున్నాయి.

# బిసి రిజర్వేషన్లపై హైకోర్టులో పిటిషన్లు

## ● కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 24:** బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టి వేసింది. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కేటాయిస్తూ ప్రభుత్వం తెస్తున్న జీవోపై హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సరికాదని పిల్ దాఖలు కాగా... బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ క్రమంలో పిటిషనర్లపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. పత్రికల్లో కథనాల ఆధారంగా పిల్ ఎలా వేస్తారని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం పత్రికల్లో వచ్చిన వార్తలను పరిగణలోకి తీసుకోలేమని స్పష్టం చేస్తూ.. రిజర్వేషన్ల అంశంపై దాఖలైన పిటిషన్లను కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వుల జారీ చేసింది. రిజర్వేషన్లు 50 శాతం మించకుండా ఆదేశాలు ఇవ్వాలని, 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ చేస్తున్న ప్రయత్నాలు అడ్డుకోవాలని హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. రిజర్వేషన్లు 50 శాతానికి మించితే స్థానిక సంస్థల్లో ఇతర వర్గాలకు అన్యాయం జరుగుతుందని పిటిషనర్లు పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ ఇస్తే 50 శాతం దాటు-తుందని.. సుప్రీంకోర్టు తీర్పు, పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం 50 శాతం మించకూడదని పిటిషన్లు వేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ఆ రెండు పిటిషన్లను కొట్టివేసింది.

# బీహార్ ఎన్నికలతో మోడీ పాలనకు ముగింపు

(మొదటి పేజీ తరువాయి)

బిహార్ అసెంబ్లీ ఎన్నికల వ్యూహాన్ని ఖరారు చేసేందుకు, ఓట్ చోరీ అంశంపై బీజేపీని మరింత ఇరకాటంలో పెట్టే విషయమై చర్చించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం బిహార్ రాజధాని పాట్నాలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయమైన సదాకత్ ఆశ్రమంలో బుధవారంనాడు నిర్వహించారు. ఖర్గే అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నేత రాహుల్ గాంధీ, కోశాధికారి అజయ్ మాకెన్, ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, సచిన్ పైలట్, బిహార్ కాంగ్రెస్ చీఫ్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. శాశ్వత, ప్రత్యేక ఆహ్వానితులు, పార్టీ ముఖ్యమంత్రులు, పీసీసీ అధ్యక్షులు, సీఎల్‌పీ నేతలు హాజరయ్యారు. జాతీయంగా, అంతర్జాతీయంగా దేశం పెక్కు సవాళ్లు ఎదుర్కొంటున్న తరుణంలో సీడబ్ల్యూసీ సమావేశం జరుగుతోందని ఖర్గే అన్నారు. మోదీ, ఆయన ప్రభుత్వ దౌత్య వైఫల్యాల కారణంగానే అంతర్జాతీయంగా మనం సమస్యలను ఎదుర్కొంటున్నామని విమర్శించారు. మోదీ నా ఫ్రెండ్ అని చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు ట్రంపే ఇప్పుడు ఇండియాను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఓటు చోరీ అంశాన్ని ప్రస్తావిస్తూ ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకతపై ఆందోళనలు తలెత్తుతున్నాయని ఖర్గే అన్నారు. వివిధ రాష్ట్రాల్లో అవకతవకలను రాహుల్ లేవనెత్తుతుంటే వాటిని పరిష్కరించకుండా అఫిడవిట్లు సమర్పిం చాలని ఈసీ ఒత్తిడి తెస్తోందన్నారు. బిహార్ తరహాలోనే దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఓటర్లను తొలగించేందుకు ప్రస్తుతం కుట్ర జరుగుతోందని ఖర్గే ఆరోపించారు. ఓట్ చోరీ అంటే రేషన్, పెన్షన్, మెడిసన్, దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, పేదల హక్కులను దొంగిలించడమేనని అన్నారు. ప్రజలు బహిరంగంగానే మోడీ తీరును ఎండగడుతున్నారని మండిపడ్డారు.

# లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా డిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

అనేక మంది వీధుల్లోకి వచ్చి ఆందోళన చేపట్టారు. వీరిని చెదరగొట్టేందుకు వచ్చిన భద్రతా దళాలపై ఆందోళనకారులు రాళ్లు రువ్వారు. స్థానిక భాజపా కార్యాలయానికి, పోలీసు వాహనాలకు నిప్పు పెట్టారు. ఒక్కసారిగా పరిస్థితులు హింసాత్మకంగా మారాయి. వీటిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించిన పోలీసులు ఫైరింగ్ చేశారు. అనంతరం లేహ్ జిల్లాలో నిషేధాజ్ఞలు విధించారు. లేహ్‌లో చోటు-చేసుకున్న హింసపై పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శాంతియుతంగా చేపట్టిన నిరసనలు ఎలాంటి ఫలితాలు ఇవ్వకపోవడంతోనే యువత నిస్పృహ చెందారన్నారు. ఇవే తాజా ఘటనలకు దారితీశాయన్న ఆయన.. పలువురు యువకులు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు.

# గ్రూప్-1 విజేతలకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

లిస్ట్‌ను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. మెయిన్స్ పత్రాలను పునఃమూల్యాంకనం చేయాలని ఆదేశించింది. 8 నెలల్లోపు చేయకపోతే మెయిన్స్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని స్పష్టం చేసింది. 2011లో గ్రూప్-1 నిర్వహించారు. ఆ తర్వాత 2022లో నిర్వహిస్తే సుప్రీంకోర్టు రద్దు చేసింది. 14 ఏళ్ల తర్వాత గ్రూప్-1 నియామకాలు జరుగుతున్నాయి. ఈ సమయంలో పక్రియను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. తెలుగులో మెయిన్స్ జవాబులు రాసిన వారిపట్ల పక్షపాతం చూపించారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని కోర్టుకు ఏజీ తెలిపారు. దీనిపై సీజే జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ స్పందిస్తూ మాల్ ప్రాక్టీస్, పేపర్ లీక్‌లాంటి ఘటనలు ఏమైనా చోటు-చేసుకున్నాయా? పక్షపాతం చూపించారనడానికి ఏమైనా ఆధారాలున్నాయా?అని ఏజీని ప్రశ్నించారు. ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయారని ఆయన తెలిపారు. ఏపీలో నిర్వహించిన గ్రూప్స్ పరీక్షల్లో తెలుగులో రాసిన అభ్యర్థులు తక్కువగా ఎంపికయ్యారని చెప్పారు. కోఠి మహిళా విశ్వవిద్యాలయంలో పురుషులకు వాష్‌రూమ్‌లు లేవని.. అందుకే ఆ రెండు కేంద్రాల్లో మహిళలకు మాత్రమే కేటాయించామని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దివ్యాంగులను దృష్టిలో ఉంచుకుని వాళ్లకు సమీపంలోని కేంద్రాలు కేటాయించామన్నారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్ టికెట్లు- జారీ చేయడాన్ని సైతం తప్పుబట్టారని ఏజీ తెలిపారు. హాల్ టికెట్ల జారీ విషయంలో టీజీపీఎస్సీకి అధికారం ఉంటుందని.. పరీక్ష కేంద్రాల కేటాయింపును తప్పుబట్టలేమని సీజే అన్నారు. అనంతరం సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ డివిజన్ బెంచ్ ఆదేశాలు ఇచ్చింది. తుది తీర్పునకు లోబడే నియామకాలు ఉంటాయని సీజే జస్టిస్ ఏకే సింగ్ స్పష్టం చేశారు. డివిజన్ బెంచ్ స్టే విధించడంతో గ్రూప్-1 ర్యాంకర్లకు ఊరట లభించింది. ఈ తీర్పుతో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# గిగ్ వర్కర్లకు ద్రోహం చేసిన కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

బోర్డు ఏర్పాటు-, బీమాతో కూడిన సామాజిక భద్రత, సరైన వేతనాలతో పాటు- మరణించిన కార్మికులకు పరిహారం చెల్లింపు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ హామీల అమలు బాధ్యతను తీసుకుంటానన్న రాహుల్ గాంధీ, వీరి సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని విమర్శించారు. గిగ్, ప్లాట్‌ఫాం కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తే భారత రాష్ట్ర సమితి పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీఆర్ తెలిపారు.గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తే బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీ-ఆర్ తెలిపారు. కేవలం ఓట్ల కోసం హామీలు ఇచ్చి విస్మరించడం కాంగ్రెస్ పార్టీకి అలవా-టైపోయిందని, కాంగ్రెస్‌కు చిత్తశుద్ధితో ఉంటే గిగ్ వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గిగ్ కార్మికుల సంక్షేమాన్ని కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, వారి భద్రత, గౌరవం, హక్కులను కాపాడటం ప్రభుత్వ నైతిక, రాజకీయ బాధ్యత అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. 'గిగ్ వర్కర్స్'కు కాంగ్రెస్ తీరని ద్రోహం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ అన్నారు. అభయహస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే రేవంత్ సర్కార్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన గిగ్ వర్క్లంల్గ÷న అహ్మద్ బిన్ అబ్దుల్ ఖదర్, శ్యామ్ సుందర్, లొకుర్తి నరేశ్‌లకు ప్రభుత్వం ప్రకటించిన ...5 లక్షల ప్రమాద బీమా పరిహారం ఇప్పటికీ అందలేదని తెలిపారు. వీరి కుటు-ంబాలు అవసరమైన అన్ని పత్రాలను సమర్పించినప్పటికీ పరిహారం అందలేదన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన గిగ్ వర్కర్స్ కుటు-ంబాలకు తక్షణమే ...5 లక్షల పరిహారాన్ని చెల్లించడంతో పాటు- గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును వెంటనే ఏర్పాటు- చేయాలని డిమాండ్ చేశారు.

# బెట్టింగ్ యాప్‌ల కేసు

## ● ఇడి విచారణకు హాజరైన సోనూసూద్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబర్24:** బాలీవుడ్ నటుడు సోనూ సూద్ బుధవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణకు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో విచారణకు రావాలని ఈడీ గతంలో సోనూ సూద్‌కి సమన్లు జారీ చేసింది. అయితే కొన్నిరోజులుగా పంజాబ్‌లోనే ఉండి వరద బాధితులకు అండగా నిలిచిన సోనూ తాజాగా ఢిల్లీలోని ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. విచారణలో భాగంగా.. బెట్టింగ్ యాప్‌ల ప్రచారం వాటితో సోనూ సూద్‌కి ఉన్న సంబంధాలు ప్రచారానికి తీసుకున్న డబ్బుల గురించి అధికారులు ఆయనను ప్రశ్నిస్తున్నట్లు- సమాచారం. ఈ కేసులో ఇప్పటికే పలువురు సినీ, క్రీడా ప్రముఖులను ఈడీ విచారించింది. ఇటీ-వల సురేశ్ రైనా, యువరాజ్ సింగ్, నటి మంచు లక్ష్మి, నటు-డు విజయ్ దేవరకొండ, రానా కూడా విచారణకు హాజరయ్యారు. చట్టవిరుద్ధమైన బెట్టింగ్ కార్యకలాపాలను ప్రోత్సహించడం, నల్లధనం లావాదేవీలకు సంబంధించిన ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగానే పలువురు సెలబ్రిటీలను ఈడీ ప్రశ్నిస్తోంది.

## ప్రజలందరూ ఆయురారోగ్యాలలు అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు



**తొలి అక్షరం/మిర్యాలగూడ, సెప్టెంబర్24:** మిర్యాలగూడ పట్టణంలోని అశోక్ నగర్ లో శరన్నవరాత్రుల్లో భాగంగా మూడో రోజు బుధవారం దుర్గామాత అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా చిలుకూరు గణేష్ జ్యోతి దంపతులు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా చలువ పందిరిలో కొలువైన అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుమారు 500 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృష్టి, స్థితి, లయకు కారణభూతమైన దుర్గమ్మ.. సమస్త జీవకోటికి ప్రాణాధారమైన ఆహారాన్ని అందించే దేవతగా శ్రీ అన్నపూర్ణదేవి అని అన్నారు. అన్నం.. జీవుల మనుగడకు ఆధారం. అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపమని అందుకే నా వంతుగా అమ్మవారి కృపతో కొందరికి అన్న ప్రసాద వితరణ చేసామన్నారు. అన్నపూర్ణదేవిని పూజిస్తే.. ఆకలిదప్పులు తదితర బాధలు ఉండవని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నూకల సాయి విమల్ రెడ్డి శ్రీధర్ నాగమణి కరుణాకర్ బండి అభిలాష్ ,లక్ష్మణ్ ,మల్లిగంటి కృష్ణ,ఆంజనేయులు,అశోక్ రెడ్డి సతీష్,బాలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ధర్మకర్తల ప్రమాణ స్వీకారం

**● దేవస్థానం చైర్మన్ ఎన్నిక ● వేముల జైపాల్ రెడ్డి ● ఎట్టకేలకు కుదిరిన దేవస్థాన పాలకమండలి ప్రమాణ స్వీకారం ముహూర్తం ● 43 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ ● డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్**







**తొలి అక్షరం/నర్సింహులపేట సెప్టెంబర్ 24:** మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తృత్వమండలి సభ్యుల ప్రమాణ స్వీకారం బుధవారం రోజున సాయంత్రం 4-30 గంటలకు దేవస్తాన ఇంచార్జి ఇన్స్పెక్టర్ సంజీవరెడ్డి పాలక మండలి చైర్మెన్ వేముల విజయ్ పాల్ రెడ్డి,సభ్యులు, ధర్మరాపు రాములు, (నర్సింహులపేట)మేక సుధాకర్ రెడ్డి (రామన్నగూడెం)గాడుదుల సోమలింగం (పెద్ద నాగారం)బానోత్ జ్యోతి (బొజ్జన్న పేట )ఉంగరాల మసూదన్( కొమ్ములవంచ ) ఎక్స్ అఫీషియో సభ్యులు అర్చకులు పరాశర నందనా చార్యుల చేత ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, పదవి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డోర్నకల్ శాసనసభ్యులు, ఉప సభాపతి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ పాల్గొని, మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి పాలకమండలి నన్ను ఎంతగా ఉపయోగించుకుంటే అంతే విధంగా డబుల్ అభివృద్ధి కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు, అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్, గ్రామ శాఖ అధ్యక్షులు, కడుదుల రామకృష్ణ, పిఎసిఎస్ డైరెక్టర్ పోలేపల్లి రజనీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ వేముల రాంరెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎరనాగి రమేష్, సీనియర్ నాయకులు అల్వాల శ్రీనివాస్, గౌని యాదగిరి, వేముల విజయ్ కుమార్ రెడ్డి, వెన్నం రవీందర్ రెడ్డి, కాశ యాకయ్య,మండల యూత్ అధ్యక్షులు పోన్నం శ్రీకాంత్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రేఖ అనిల్, ఎస్.టి సెల్ అధ్యక్షులు దశ్రునాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షులు మహబూబ్ ఖాన్, గుండ గాని వెంకన్న, మున్వర్, దూరు యాకయ్య, ఎర్ర రవి, దూరు భాస్కర్, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, మండల, గ్రామ పార్టీకార్యకర్తలు, భక్తులు, విద్యార్థి విభాగం నాయకులు, మేధావి వర్గం, కార్మిక కర్షక వర్గం, మొదలగు వారు పాల్గొన్నారు,అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ మండలంలోని అన్ని గ్రామాలకు 43 మందికి కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్. చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేసినట్లు స్థానిక తహసిల్దార్ రమేష్ తెలిపారు

## ఆలేరులో కామ్రేడ్ ముక్తార్ పాషన్న అయిదవ వర్ధంతి సభ

**జీవితాన్ని విప్లవానికి అంకితం చేసిన ఆదర్శ విప్లవ కమ్యూనిస్టు కామ్రేడ్ ముక్తార్ పాషన్న**

**సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 24:**కామ్రేడ్ ముక్తార్ పాష సీపీఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యునిగా,ఐ ఎఫ్ టి యు అఖిలభారత ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ ప్రజలు,రైతు, కూలీలు,కార్మిక వర్గం,ఇతర వర్గాల ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రధానంగా పాలక వర్గం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను,ప్రజలను విభజించి పాలించే దగాకోరు , నీతి మాలిన చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ అనేక ప్రజా,కార్మిక వర్గ పోరాటాలను నిర్మించాడని, ప్రజలకు విముక్తి అనేది ఒక్క నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారానే సాధ్యమని అందుకు ప్రతిఘటన పోరాటాలను ఉధృతం చేయుటకు కామ్రేడ్ పాషన్న ఎనలేని కృషి చేశాడని ప్రజలను,కార్మికులను చైతన్య యుతంగా ముందుకు నడిపించాడని బ్రతికినంత కాలం విప్లవం కోసం,ప్రజల కోసం నిజాయితీగా బ్రతికాడని కరోనా కాలంలో అమరులయ్యారని, దీంతో భారత కార్మిక వర్గ పోరాటాలకు పెద్ద నష్టం జరిగిందని, ఈ నష్టాన్ని పూడ్చుకోవడానికి వర్గ చైతన్య స్పృహతో పోరాటాలను కొనసాగించాలని అన్నారు.కేంద్రంలో మోడీ బీ జే పీ ప్రభుత్వం గడిచిన 8 సంవత్సరాలలో జీఎస్టీ(పరోక్ష పన్ను)పేరుతో కోట్లాది రూపాయల ఆర్థిక భారాన్ని ప్రజలపై మోపి ప్రజల నడ్డి విరిచిందని,నేడు ఏమీ ఎరగనట్లు జీఎస్టీని తగ్గిస్తునట్లు నాటకాలాడుతుందని,గడిచిన 8 సంవత్సరాల కాలంలో ప్రజలపై మోపిన పన్నుల భారాన్ని ప్రజలపై ఎందుకు మోపారో చెప్పి ప్రజలకు క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. జీఎస్టీ 4 శ్లాబ్ లను రెండింటికీ కుదిస్తున్నామని చెప్పడం నయ వంచనతో కూడుకున్నదని అన్నారు. ఒక్క జీఎస్టీయే కాదు,గడిచిన 11 సంవత్సరాలలో కోట్లాది రూపాయల ఆర్థిక భారాలను పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలు పెంచి ప్రజలను బీ జే పీ మోడీ ప్రభుత్వం ముంచిందని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయాల్సిన ముఖ్యమైన ఎన్నికల హామీలను నెరవేర్చడంలో నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ప్రజలు మరింత ఎక్కువ సంఖ్యలో ఉద్యమించిక ముందే ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. భిక్షపతి, జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కల్లెపు అడివయ్య,బేజాడి కుమార్,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పద్మ సుదర్శన్,గడ్డం నాగరాజు,ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చిర బోయిన రాజయ్య,పిన్నపు రెడ్డిరాఘవరెడ్డి,అయిల యాకయ్య, మామిడాల భాను,చిర బోయిన కొమురయ్య,భూసే శ్రీశైలం,బర్మ బాబు,ఇక్కిరి శ్రీనివాస్,ఊరడి రామ చంద్రు,మామిడాల మధు,ఓరుగంటి మైసయ్య, కాంద్రాజు రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## అందరం కలిసుందాం.. హక్కులు సాధించుకున్నాం..

**● టిడబ్ల్యూజేఎఫ్ నాయకుడు మన్సూర్ అలీ ఖాన్.. ● షాద్ నగర్ ఉర్దూ మీడియా జర్నలిస్టుల పిలుపు ● మహాసభలకు తరలిరావాలని పిలుపు**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 24:** కందుకూరు మండలంలో శుక్రవారం పెద్ద ఎత్తున జరగనున్న రంగారెడ్డి జిల్లా టి డబ్ల్యూ జే ఎఫ్ మహాసభలను విజయవంతం చేయాలని షాద్ నగర్ ఉర్దూ దినపత్రికల సీనియర్ పాత్రికేయుడు, టిడబ్ల్యూజెఎఫ్ నాయకుడు మన్సూర్ అలీ ఖాన్ పిలుపునిచ్చారు. పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉర్దూ దినపత్రికల సీనియర్ పాత్రికేయులు అర్షద్, మొయిజ్, ఇక్బాల్, ఖాలేద్ తదితరులతో కలిసి ఆయన మాట్లాడుతూ టిడబ్ల్యూజేఎఫ్ సారథ్యంలో జిల్లాలోని ఉర్దూ పాత్రికేయులు కలిసికట్టుగా ముందుకు సాగాలని అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి పాత్రికేయులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టులకు సంబంధించిన ఆరోగ్యకార్డులు, ప్లాట్లు, గుర్తింపు కార్డులు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. పాత్రికేయులు అందరూ తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ నెల 26వ తేదీన ఉదయం 10 గంటలకు కందుకూరు లో జరిగే జిల్లా మూడవ మహాసభలు విజయవంతం చేసేందుకు ప్రతి పాత్రికేయుడు ముందుకు రావాలని జిల్లాలో ఉన్న ఉర్దూ పాత్రికే యులు కూడా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనసూర్ అలీ ఖాన్ పిలుపునిచ్చారు.


## అత్యంత వైభవంగా తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**● తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు, శ్రీవారి సేవలో షాద్ నగర్ వాసులు ● అన్నమయ్య సంకీర్తనలు ఆలపించిన అన్నమాచార్యుల 12వ తరం వారసుడు హరి నారాయణ చార్యులు**



**తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 24:** కలియుగ వైకుంఠ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య సన్నిధిలో దర్శన భాగ్యం కొరకు ప్రతిరోజు వేలాదిమంది క్యూ లైన్ లో ఉండి దర్శన భాగ్యం కొరకై వేచి ఉండడం మనందరికీ విధితమే. అలాంటి తిరుమల తిరుపతిలో సర్వాంగ సుందరంగా ముస్తాబై శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న తరుణంలో మన షాద్ నగర్ వాసులు బ్రహ్మోత్సవాలలో పాల్గొనడం, శ్రీవారి సేవలో తరించడం ఒక గొప్ప సౌభాగ్యం అయితే, శ్రీవారిని తరించి, ఎన్నో సంకీర్తనలు పాడి, శ్రీవారిని మెప్పించిన వాగ్గేయకారుడు అన్నమాచార్యుల (అన్నమయ్య) వారసుడు 12వ తరం హరి నారాయణ చార్యులు (వారసులు) వెంట నడిచి, ఆయన ఆధ్వర్యంలో శ్రీవారి పల్లకి సేవలో పాల్గొని వెంకటేశ్వర స్వామి దర్శన భాగ్యం చేసుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నారు. శ్రీవారి దర్శన భాగ్యం పల్లకి సేవ శ్రీవారి బ్రహ్మోత్సవాలలో మన షాద్ నగర్ పట్టణానికి చెందిన మహేశ్వర్ అందె (మాజీ లైబ్రరీ వైస్ చైర్మన్ ) రాకేష్ కుమార్, మన్యం మధుసూధన్, కర్ణం సంతోష్ కుమార్, కౌశిక్, భాస్కర్ రెడ్డి, శ్రీలత, శ్రీదేవి మరియు అన్నమయ్య బృందం తదితరులు పాల్గొనగా అన్నమయ్య వారసుడు హరి నారాయణ చార్యులు అన్నమయ్య సంకీర్తనలు పాడగా ఆయనతో కలిసి నడిచిన మన షాద్ నగర్ వాసులు భక్తి తన్మయత్వంతో తమ జీవితంలో ఇది ఒక మరుపురాని ఘట్టంగా పరవశించారు.

## మాయా బియ్యం (మ్యాజిక్ రైస్)



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 24:**మాయా బియ్యం(మ్యాజిక్ రైస్)స్టవ్ వెలిగించాల్సిన పనిలేదు. పొయ్యి మీద ఉండాల్సిన అవసరం కూడా లేదు. ఈ బియ్యాన్ని కేవలం నీళ్లలో వేసి కొంచెం సేపు పక్కన పెడితే చాలు. అన్నం రెడీ. ఇటువంటి మాయ బియ్యం గురించి మీరు ఎప్పుడైనా విన్నారా? అయితే అటువంటి బియ్యం గురించి ఇప్పుడు నేను చెప్తాను మీరు వినండి. ఆ బియ్యం పేరు బొకాసాలు. ఈ బియ్యాన్ని అస్సాం రాష్ట్రంలోని గిరిజన తెగ ప్రజలు ఎక్కువగా వాడుతుంటారు. సైనికులు కూడా వాడుతూ ఉంటారు. ఇటువంటి బియ్యం మాకు కూడా దొరికితే బాగుండు అనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం వినండి వివరాలు చెప్తాను. కరీంనగర్ జిల్లా శ్రీరాములు పల్లికి చెందినటువంటి శ్రీకాంత్ అనే రైతు అస్సాం తో పాటు తొమ్మిది రాష్ట్రాలు తిరిగి ఈ ధాన్యం గురించి తెలుసుకున్నాడు. అతడు ఇప్పుడు తన ఊరిలో ఈ ధాన్యాన్ని సాగు చేస్తున్నాడు. మన రాష్ట్రంలో ఉన్న అనేకమంది రైతులు అతని దగ్గరకు వెళ్లి, ఈ బొకాసాలు అనేటువంటి వరి ధాన్యం విత్తనాలు తెచ్చుకుంటున్నారు.ఈ బియ్యం వండుకోవడానికి స్టవ్ వెలిగించాల్సిన అవసరం లేదు. పోయ్యి మండించవలసిన అవసరం లేదు. ఈ బియ్యాన్ని చన్నీళ్లలో వేస్తే చల్లని అన్నం, వేడి నీళ్లలో వేస్తే వేడి అన్నం వెంటనే రెడీ అయిపోతుంది. ఇంకో కొసమెరు.

## బీఎస్ ఎన్ ఎల్ నుండి అద్భుతమైన ఆఫర్లు!

**● 299/- కే ఇంటర్నెట్, టీవీ చానళ్లు మరియు ఉచిత కాల్స్: సబ్ డివిజనల్ ఇంజనీర్ మధుకర్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 24:**కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ బీ ఎస్ ఎన్ ఎల్ నుండి ఇంటర్నెట్ మరియు టీవీ వినియోగదారులకు అతి తక్కువ ధరలో ఆకర్షణీయమైన ఫైబర్ ప్లాన్స్ విడుదల చేసిందని యాదాద్రి భువనగిరి జిల్లా సబ్ డివిజనల్ ఇంజనీర్ గూడ మధుకర్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిజిటల్ భారత్ లో భాగంగా, వినియోగదారులకు ఇంటర్నెట్, టీవీ చానెల్స్ మరియు ల్యాండ్ లైన్ ఫోన్ ను కేవలం నెలకు ?299/-కే అందచేస్తున్నట్లు తెలిపారు. దీంట్లో 460 టీవీ చానెళ్లు, తెలుగు టీవీ చానెళ్లు, 20ఎంబి పి ఎస్ ఇంటర్నెట్ 500జీబీ డేటా మరియు ఉచిత అన్లిమిటెడ్ కాల్స్ కూడా అందచేస్తున్నట్లు తెలిపారు. వీటితో పాటు 9 ఓటిటి లు కల మరొక ప్లాన్ ?399/- కే అందుబాటులో ఉందని తెలిపారు.బీఎస్ ఎన్ ఎల్ కనెక్షన్ పూర్తిగా సురక్షిత మైనదని పేర్కొంటూ,6 నెలలు మరియు వార్షిక ప్లాన్స్ కూడా అవసరాలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.నల్గొండ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో ఓ ఎల్ టీ లు ఏర్పాటు చేశామని, గ్రామీణ ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ ఫ్రాంచైజీ కోసం లోకల్ కేబుల్ ఆపరేటర్లు తమను సంప్రదించవచ్చని తెలిపారు. తక్కువ ధరకే అన్ని సౌకర్యాలు కలిపి వున్న బీఎస్ఎన్ఎల్ కనెక్షన్స్ ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు దగ్గరలో ఉన్న బీఎస్ఎన్ఎల్ కస్టమర్ సర్వీస్ సెంటర్ లేదా 1800 4444 ను సంప్రదించవచ్చని తెలిపారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన ఓసి త్రీ వాల్వో డ్రైవర్స్ బ్లాస్టింగ్ కార్మికులు






**తొలి అక్షరం/గణపురం సెప్టెంబర్ 24:** గణపురం మండలంలోని పరశురాంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల సింగరేణి ఓసి త్రీ లో పనిచేసే ప్రైవేట్ వాల్వో డ్రైవర్స్ బ్లాస్టింగ్ కార్మికుల సమస్యల గురించి కృషి చేసి సమస్యను పరిష్కారం చూపినందుకు వాల్వో డ్రైవర్స్, బ్లాస్టింగ్ కార్మికులు బుధవారం భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. కార్మికులకు ఏ సమస్యలు ఉన్నా నా దృష్టికి తీసుకు రావలని ఎమ్మెల్యే అన్నారు. కార్మికులు అందరూ ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి ప్రైవేట్ కార్మికులకు దసరా బోనస్ గా 5500 రూపాయలు ఇచ్చినందుకు గాను భూపాలపల్లి జిల్లా సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

## కెటిపిపిలో బతుకమ్మ సంబరాలు



**తొలి అక్షరం/గణపురం:** మండలం లోని చెల్పూర్ గ్రామంలోని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో బుధవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ ఇంజనీర్ చిట్టాప్రగఢ శ్రీ ప్రకాష్ రమణి గాయత్రి దంపతులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కెటిపిపి మహిళా ఉద్యోగులు తీరొక్క పూల తో అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల సూపరింటెండెంట్ ఇంజనీర్లు, మహిళా ఉద్యోగులు, ఇంజనీర్ అధికారులు, అసోసియేషన్, యూనియన్ నాయకులు, అర్టిజన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అవసాన దశలో నేను... ఆరంభ దశలో నీవు...



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 24:** అవసాన దశలో నేను ఆరంభ దశలో నీవు అనుభవాలతో నేను అమాయకత్వంతో నీవు వడలిన మేనుతో నేను చిగురాకు కాయంతో నీవు చదివిన పుస్తకం నేను తెరవని గ్రంథం నీవు పుట్టెడు జ్ఞాపకాలతో నేను తెల్లని కాగితంలా నీవు బాధ్యతల చెరలో నేను బంధాల కౌగిట్లో నీవు పండిపోయిన తలతో నేను పండు వెన్నెల నవ్వుతో నీవు బరువైన బంధంగా నేను ప్రియమైన బాధ్యతగా నీవు ఊసులు చెప్తూ నేను ఊ కొడుతూ నీవు బోసి నవ్వులతో నేను పాల బుగ్గలతో నీవు ఆరిపోయే దివ్వె నేను వెలిగే దీపం నీవు రాలిపోయే పువ్వు నేను వికశించే కుసుమం నీవు

## ఉత్తమ అవార్డ్ అందుకున్న మదర్ డైరీ డైరెక్టర్ పాండు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 24:** కరీంనగర్ జిల్లా ముల్కనూర్ లో మహిళా డైరీ నిర్వహించిన నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డ్ ఎన్ డి డి బి స్థాపించి 60 వార్షికోత్సవంలో భాగంగా సభలో అత్యధిక పాల సేకరణ చేసిన యాదాద్రి భువనగిరి మండలంలోని బస్వాపు రం సొసైటీ తరపున (ఛైర్మెన్)మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండుకి ఉత్తమ బహుమతి ప్రదానం అందజేసిన ఎన్డిడిబి ప్రతిథినిది శ్రీధర్ సీఎస్ ముల్కనూర్ డైరీ ఛైర్మెన్ ధనశ్రీ విజయ డైరీ ఛైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు. భువగిరి మేనేజర్ పి.దశరథ,కటిక జంగయ్య, పాల్గొన్నారు.



# పించన్ల పెంపునకు మరో ఉద్యమం

● మంద కృష్ణ మాదిగ పిలుపు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 24:** పెన్షన్ దారులు అంటే ప్రభుత్వానికి ఎప్పుడు చిన్నచూపేనని అందుకే పెన్షన్ల పెంపు కొత్త పెన్షన్ల సాధనకు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు.వృద్ధులు వితంతువులకు 4000 వేల రూపాయలు, వికలాంగులకు 6000 వేల రూపాయలు పెన్షన్ ఇస్తానని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 20 నెలలు గడిచిన ఆ ఊసే ఎత్తడం లేదాని విమర్శించారు.పెన్షన్లు పెంచే దాకా తమ పోరాటం ఆగదని అయన స్పష్ట చేశారు.అక్టోబర్ 06 వ తేదీ నుండి నవంబర్ 06 వ తేదీ వరకు నెల రోజులపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో దీక్షలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.


# ఇభోగ శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి

**పాల్గొని నివాళులు అర్పించిన సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 24:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో భోగ శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్, గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడాల నరసింహులు, శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవా సమితి సభ్యులు అంకం రాజయ్య,అంకం రమేష్,గాదె సోమిరెడ్డి,రాసమల్ల కొండల్,అంకం పురుషోత్తం, అంకం మోహన్,తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థం కార్యక్రమంలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 24:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ బుధవారం రోజున హైదరాబాద్ మల్కాజ్గిరిలో యాదగిరిగుట్ట మండలం తాళ్ల గూడెం మాజీ సర్పంచ్ కసావు శ్రీనివాస్ గౌడ్ కుమారుని నిశ్చితార్థంలో పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టి.సుగుణాకర్, శ్రీనివాస్,తదితర నాయకులు పాల్గొన్నారు.

## మూడవ రోజు అన్నపూర్ణ దేవి అవతారంలో అమ్మవారి దర్శనం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 24:** యాదాద్రి ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో మూడవరోజు పూజలు నిర్వహించారు.అమ్మవారు అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శనం ఇచ్చారు. అమ్మవారిని కూరగాయలతో అలంకరించా రు. ఆలయం ధర్మకర్తలు ఏనుగు సురేందర్ రెడ్డి-సుగంధిని దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ ప్రజలు, కనకదుర్గ యువజన మండలి సభ్యులు సూర్య,మహేశ్,లోడి ప్రదీప్,మహేశ్ ,బండారి సాయి, కృష్ణ ,గట్టు విశాల్ ,లోడి మణికంఠ, ఎల్మినేటి మత్సగిరి, పాశం మణికంఠ, శిగ సాయిరా ం, నాతి పవన్ ,కోరె దుర్గా ప్రసాద్, సాయి కుమార్,సాయి చరణ్, లోడి వినోద్,ధన్రాజ్,పవన్,ఎద్దు మత్సగిరి పాల్గొన్నారు.

## రెండవ రోజు సచివాలయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం

**తొలి అక్షరం/రుద్రవరం:** బంగారు కుటుంబాలు మార్గదర్శకులు అనే అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీవో సుబ్రహ్మణ్యం తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ మార్గదర్శిలా చేయూత ద్వారా బంగారు కుటుంబాల యొక్క జీవనస్థితిలో మెరుగుపరచడం కోసం సచివాలయ సిబ్బంది మార్గదర్శి మరియు బంగారు కుటుంబాల మధ్య అనుసంధానకర్తగా వ్యవహరించడం అనే అంశాలపై ట్రైనర్స్ శివకృష్ణ, అరవింద నాయక్, పాల్గొన్నారు.

# ఐజెయూ నుంచి టిడబ్ల్యూజేఎఫ్‌లోకి...: సీనియర్ పాత్రికేయుడు పూర్ణచందర్..

● ఆహ్వానించిన జర్నలిస్ట్ కేపీ, అధ్యక్షుడు రాఘవేందర్ తదితరులు



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 24:** షాద్ నగర్ సీనియర్ పాత్రికేయుడు పూర్ణచందర్ రావు ఐజేయూను వీడి టీడబ్ల్యూజేఎఫ్ లోకి వచ్చారు. టీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర నాయకుడు కె.పి, జిల్లా నాయకులు లక్కాకుల రమేష్ కుమార్, నరసింహారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, ఆధ్వర్యంలో ఆయన సంఘంలో చేరారు. సీనియర్ పాత్రికేయుడు పూర్ణచంద్రరావు తమ సంఘంలోకి రావడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా కేపీ అన్నారు. పూర్ణచంద్ర రావు మాట్లాడుతూ సంఘాన్ని ముందుకు తీసుకువెళ్లడంలో కీలక భాగస్వామ్యాన్ని పోషిస్తానని అన్నారు. త్వరలోనే సంచలన విషయాలను ప్రజల ముందుకు తీసుకువస్తానని పూర్ణచందర్రావు తెలిపారు. ముఖ్యంగా గతంలో ఇక్కడ పనిచేసిన సీనియర్ పాత్రికేయులపై జరిగిన కుట్రలు ఎన్నో విషయాలు తనకు తెలుసని వాటిని మీడియా ముందు బయటపెడతానని పూర్ణచందర్రావు తెలిపారు. సీనియర్ పాత్రికేయులు లక్కాకుల రమేష్ కుమార్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవే నా లక్ష్యం

**సొంత ఖర్చులతో రెండు బోర్లు వేసి కాలనీవాసుల నీటి సమస్యను తీర్చిన మాజీ సర్పంచ్ కవితా సతీష్ పవన్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 24:** ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ప్రజలకు నీటి కష్టం రాకుండా ఉండాలని గొప్ప లక్ష్యంతో గ్రామంలోని బీసీ కాలనీ మరియు కమ్మగూడెం ప్రజలు వారు అడిగిన వెంటనే తన సొంత నిధులతో బోర్లు వేయించిన యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం చీమల కొండూరు గ్రామ మాజీ సర్పంచ్ జిలుగు కవిత సతీష్ పవన్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు నీరు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని వారు అడిగిన వెంటనే బోర్లు వేసి వాళ్లకి ఇబ్బంది లేకుండా చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.గ్రామ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలు మాజీ సర్పంచ్ వెలుగు కవిత సతీష్ పవన్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాజీ ఉపసర్పంచ్ నరసింహ,మదన్, దుర్గయ్య, ఇన్సెంట్, దాసు,ఆరోగ్యం, అంతయ్య,బాలస్వామి,సాగర్, గ్రామ పెద్దలు,కాలనీవాసులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ సినీ హీరో సుమన్‌ను కలిసిన షాద్నగర్ కుంగ్ ఫు కరాటే మాస్టర్లు విద్యార్థులు

**సినీ హీరో సుమన్ ను ఘనంగా సన్మానించిన న్యూ పవర్ కుంగ్ ఫు నంది అవార్డు గ్రహీత మాస్టర్ అహ్మద్ ఖాన్ (బ్రూస్ లీ ) , జపాన్ కరాటే మాస్టర్ శివక్రిష్ణ గౌడ్**





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 24:** న్యూ పవర్ కుంగ్ ఫు నంది అవార్డు గ్రహీత అహ్మద్ ఖాన్ మాస్టర్, కరాటే మాస్టర్ శివక్రిష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ప్రముఖ సినీ హీరో సుమన్ ను కలిసిన విద్యార్థి, విద్యార్థినిలు. ఘనంగా శాలువాతో సన్మానించిన మాస్టర్లు. ఈ కార్యక్రమంలో సినీ హీరో సుమన్ చేతుల మీదుగా విద్యార్థులకు అవార్డులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో సినీ హీరో సుమన్ మాట్లాడుతూ బాలబాలికలకు కుంగ్ ఫు, కరాటేలు ఆత్మ రక్షణకై ఎంతో ఉపయోగపడతాయని మానసిక శారీరక ఉల్లాసాన్ని ఉత్తేజాన్ని కలిగిస్తుందని విద్యార్థులకు తెలియజేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ కరాటే,కుంగ్ ఫు లో తమ పిల్లలకు నేర్పించడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ నంది అవార్డు గ్రహీత మాస్టర్ అహ్మద్ ఖాన్ (బ్రూస్ లీ ), జపాన్ కరాటే మాస్టర్ శివక్రిష్ణ గౌడ్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బీసీల 42% రిజర్వేషన్ అమలు తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు అమలు చేయాలి

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు వరిపల్లి అనిల్ కుమార్**



**తొలి అక్షరం/నరసింహుల పేట.సెప్టెంబర్ 24:** హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను ప్రారంభించడానికి ముందు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు వరిపల్లి అనిల్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో, ఆయన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ, దాని అమలు ఆవశ్యకతను నొక్కి చెప్పారు."కాంగ్రెస్ పార్టీ తమ కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఇది కేవలం ఒక హామీ కాదు, బీసీల రాజకీయ సాధికారతకు ఒక మార్గం. ఈ హామీని అమలు చేయడంలో ప్రభుత్వం ఎలాంటి జాప్యం చేయకూడదు" అని అనిల్ కుమార్ తెలిపారు.ఒకవేళ ఈ హామీని అమలు చేయకుండా ఎన్నికలు నిర్వహిస్తే, అది బీసీల హక్కులకు భంగం కలిగించడమేనని ఆయన అన్నారు. "బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించకపోతే, తెలంగాణ రాజ్యాధికార పార్టీ బీసీ వర్గాల తరపున తీవ్రమైన పోరాటానికి దిగుతుంది" అని ఆయన హెచ్చరించారు.

# 4 నెలలుగా,8 పాల బిల్లులను ఆపడం మదర్ డైరీకి న్యాయమా?

● పాడి రైతులను నట్టేట్ల ముంచుతున్న మదర్ డైరీ పాలక వర్గం!

● కలెక్టరేట్ ముందు జరిగిన ఏఐకెఎంఎస్ ధర్నాలో వక్తలు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 24:** గత 4 నెలలుగా పాడి రైతుల పాలబిల్లులను ఆపడం న్యాయమా అని అఖిల భారత రైతుకూలీ సంఘం(ఏ ఐ కె ఎం ఎస్)రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి,జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కల్లెపు అడివయ్య, బేజాడి కుమార్ లు మదర్ డైరీ పాలక వర్గాన్ని ప్రశ్నించారు.బుధవారం నాడు యాదాద్రి భువనగిరి (రాయగిరి)జిల్లా కలెక్టరేట్ ఎదుట అఖిల భారత రైతుకూలీ సంఘం(ఏ ఐ కె ఎం ఎస్)ఆధ్వర్యంలో పాల రైతులకు 8 నెలల పాల బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ పాల రైతులు ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా భిక్షపతి, అడివయ్య, కుమార్ లు మాట్లాడుతూ ఆవులను,గేదెలను మేపడం, సాదడం వాటికి పత్తి పిట్టు, మక్కపిండి,మురుకుల దాణ, బెల్లం దాణ,తదితర వాటికి అయ్యే ఖర్చులకు,ఇతర అవసరాల నిమిత్తం పాల రైతులకు 8 బిల్లులు ఆపడం మూలంగా ఆర్థికంగా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మదర్ డైరీ పాలక వర్గం పాల బిల్లులను ఆపి రైతులను నట్టేట్ల ముంచుతున్నదని ఆరోపించారు.రోజు వారీగా పాడి రైతులు కష్టపడి పాలను ఆయా గ్రామాల సెంటర్లలో పాలు పోయడం వల్లనే నేడు మదర్ డైరీ పాలక వర్గం ముఖ్యంగా ఉన్నతాదికారులు లక్షలకు లక్షలు జీతాలు,అలవెన్స్ లు తీసుకోవడమే కాకుండా లాభాల్లో నడిచిన మదర్ డైరీని గత పాలక వర్గం,ప్రస్తుత పాలక వర్గం,అధికారులు అనేక అక్రమాలకు,అవినీతికి పాల్పడటం వల్లనే నేడు పాడి రైతులకు క్రమం తప్పకుండా పాల బిల్లులను ఇవ్వలేని పరిస్థితికి దిగజారడమే కాకుండా దశాబ్దాల కాలంగా పోగుబడిన మదర్ డైరీకి చెందిన కోట్ల రూపాయ ఆస్తులను అమ్మాలనే దుస్తికి చేరుకున్నారని విమర్శించారు. ఇప్పటికైనా పెండింగ్లో ఉన్న 8 పాల బిల్లులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్)న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్. జనార్ధన్, కొలనుపాక పాల సొసైటీ చైర్మన్ మామిడాల సోమయ్య, ఇక్కుర్తి పాల సొసైటీ చైర్మన్ చిరబోయిన రాజయ్య,ఆయా గ్రామాల పాడి రైతులు యాకయ్య,గడ్డం నాగరాజు,పిన్నపురెడ్డి రాఘవరెడ్డి,బర్మ బాబు, రామచంద్రు,ఓరుగంటి మైసయ్య, మామిడాల బాల మల్లేష్, చిరుబోయిన కొమురయ్య, మామిడాల భానుచందర్, మామిడాల మధు,ఊరడి రామచంద్రు,వంగాల మధుసూదన్ రెడ్డి,పెండ్యాల శ్రీను,గాజుల వెంకటేష్,బత్తుల రాజిరెడ్డి,ఓరుగడ్డ మసయ్య, సుక్కల బాలయ్య,మలగ యాదగిరి,మామిడాల మధు, సుంచు రాములు,తదితరులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం పాల రైతులకు సంబంధించిన ఎనిమిది పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో అందజేయడం జరిగింది.

# గుర్రం నరసింహులు మృతదేహానికి ఘన నివాళులు

**అర్పించిన పంచాయతీ కార్యదర్శులు,ప్రముఖులు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 24:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన గుర్రం నరసింహులు బుధవారం రోజు సాయంత్రం మృతి చెందారు.వారు ఇటీవల ఉద్యోగ విరమణ పొందినారు.ఆత్మకూరు(ఎం) మండలంలో చాలాకాలంగా పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన సీనియర్ పంచాయతీ కార్యదర్శి గుర్రం నరసింహులు మృతి పట్ల పంచాయతీ కార్యదర్శులు వారి మృతదేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మరియు తాజా మాజీ జెడ్పిటిసి కోడిత్యాల నరేందర్ గుప్తా,చేనేత అధ్యక్షులు సుదర్శన,నారాయన, ఆంజనేయులు,తదితరులు నివాళులు అర్పించినారు.

# దుర్గామాత దీవెనలతో అంతా మంచి జరగాలి: ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

**ఆర్టీసీ కాలనీలో దుర్గ మాత పూజా, అన్నప్రసాద కార్యక్రమం**

**పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,పట్టణ నాయకులు**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 24:** దుర్గామాత దీవెనలతో ప్రజలందరికీ మంచి జరగాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.షాద్ నగర్ పట్టణంలోని ఆర్టిసి కాలనిలో దుర్గామాత మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ మరియు అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమం మాజీ కౌన్సిలర్ బిఎస్ సుధీర్ కానుగు అనంతయ్య,జూపల్లి కౌసల్య శంకర్,పిల్లి శారద శేఖర్,చెట్ల పావని నర్సింహా,ప్రేమలత యుగేందర్,నాయకులు బిక్షపతి రఘునాథ్ యాదవ్,సాయి క్రిష్ణ,బండారు రమేష్,లక్ష్మి కాంత్ రెడ్డి, బిక్షపతి,గంగిరెడ్డి, మురళి, దినేష్ సాగర్, క్రిష్ణ గౌడ్,శ్రీధర్ గౌడ్,నిజాం,అజ్జు,బబ్లు, కోరె రాజు, సుధీర్,సంతోష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# దుర్గాదేవి మహిమను స్మరింపచేసే ఆధ్యాత్మిక ఉత్సవాలే దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్**

**పట్టణంలోని విజయనగర్ కాలనీ, ఆర్టీసీ కాలనీలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి**

**అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న రవీందర్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు**





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 24:** దుర్గాదేవి అమ్మవారి మహిమను స్మరింపజేసే ప్రత్యేక ఉత్సవాలు దసరా పర్వదిన అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు అని బీఆర్ఎస్ సీనియర్ నేత వై. రవీందర్ యాదవ్ అన్నారు. బుధవారం షాద్ నగర్ పట్టణంలోని విజయనగర్ కాలనీ, ఆర్టీసీ కాలనీలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి మండపాల వద్ద అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మండపాల ఆవరణలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం మాట్లాడారు. తెలంగాణ ప్రజల అత్యంత ప్రాముఖ్యత కలిగిన పర్వదినమైన దసరా పండుగను పురస్కరించుకొని పది రోజులపాటు అమ్మవారిని దుర్గాదేవి రూపంలో కొలవడం మన ప్రాంత ప్రజల సంప్రదాయమని, శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారిని ప్రత్యేకంగా పూజించడం వల్ల సకల శుభాలు కలుగడంతో పాటు మనశ్శాంతి నెలకొంటుందని అభిప్రాయపడ్డారు. శరన్నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మిక పర్వదినమే కాకుండా తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా అమ్మవారి ముందు బతుకమ్మ, కోలాటం వంటి సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించుకోవడం మన సాంప్రదాయమని, అన్ని వర్గాల ప్రజలు ఉత్సవాలలో పాల్గొని భక్తిని చాటడం మన హిందూ ధర్మానికి నిదర్శనమని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు అన్ని వర్గాల ప్రజలపై ఉండాలని, అమ్మవారి కృప దయతో పాడి పంటలు పుష్కలంగా పండి తెలంగాణ ప్రజలు సంతోషంగా జీవించే విధంగా అమ్మవారి దయ ఉండాలని వేడుకున్నట్లు ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ లక్ష్మీనరసింహా రెడ్డి, మాజీ కౌన్సిలర్లు యుగంధర్, కానుగు ఆనంతయ్య, పిల్లి శేఖర్, నంద కిషోర్, జూపల్లి శంకర్, చెట్ల నరసింహా, సుధీర్, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, వీరేశం గుప్తా, రవి యాదవ్, భిక్షపతి, హోరి గౌడ్, శరణప్ప, నవీన్, భువనేశ్వర్ రెడ్డి, శేఖర్, గుండు అశోక్, నవీన్ పులిజాల, నిజాం, సుమధీర్, ఆంజనేయులు, శ్రీకాంత్, రాజశేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడిఈకి వినతి పత్రం అందించిన వర్తక వ్యాపారులు





**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 24:** రామన్నపేట నుండి అరూరు వరకు ఏర్పాటుచేయబోతున్న ప్రతిపాదిత 33 కె.వి విద్యుత్ లైన్ స్థానిక సుభాష్ విగ్రహం నుండి పట్టణం మీదుగా ఏర్పాటుచేయవద్దని గతం లో ఉన్న ప్రతిపాదన సబ్ స్టేషన్ నుండి సింగిల్ విండో కార్యాలయం వెనకభాగం నుండి నీర్నెంల రోడ్డువరకు ఏర్పాటుచేయాలని పట్టణం మీదుగా ఇప్పటికే రోడ్డు ఇరుకుగా ఉన్నందున పెద్ద పెద్ద టవర్ల నిర్మాణంతో ఇండక్షన్ వచ్చే ప్రమాదం ఉందని,ఎట్టి పరిస్థితుల్లో పట్టణం మీదుగా విద్యుత్ లైన్ వద్దని రామన్నపేట వర్తక వ్యాపార సంఘం తరపున స్థానిక విద్యుత్ శాఖ ఏడి ఈ స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్తకసంఘం అధ్యక్షులు కన్నెకంటి వెంకటేశ్వరచారి మరియు ప్రధాన కార్యదర్శి వహీద్ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న దైద రవీందర్





**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 24:** రామన్న పేట మండలంవెల్లంకి గ్రామంలో నిర్వహించటువంటి దుర్గామాత ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని దుర్గామాతను దర్శించుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పున్నం రమేష్ నేత, మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అయిపాముల శేఖర్, వెల్లంకి గ్రామ శాఖ గ్రామ శాఖ అధ్యక్షుడు పెద్దులు, మిరియాల నరేష్, గుండా సతీష్,మధు, గంజి భాస్కర్, కర్రే రమేష్, కావేటి రమేష్, శేఖర్, సోమప్ప, అరవింద్, తదితరులు పాల్గొన్నారు



# సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు కారింగుల సురేష్ గౌడ్‌కు దళిత ప్రజా సంఘాల నాయకుల ఘనసన్మానం

**- తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు మాంకల యాదగిరి**





**తొలిఅక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 24:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం లో సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం ,వరంగల్ జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కారింగుల సురేష్ గౌడ్ ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదునూరి యాకయ్య మాదిగ, మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న నీ ఆదర్శంగా తీసుకొని గత 15 సంవత్సరముల నుండి మండలంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఎనలేని సేవలు అందించినారు. వారి కృషికి ఫలితంగా రాష్ట్ర నాయకత్వం గుర్తించి జిల్లా అధ్యక్షునిగా 2వ, సారీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇంకా మునుముందు ప్రజా సమస్యలతో పాటు సామాజిక సేవలో కూడా ముందుండి నడిపించుకుంటూ భవిష్యత్తులో అనేక పదవులు పొందాలని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల నాయకులు అందరూ ఐక్యతతో బహుజన రాజ్యాధికారం వైపు ప్రయాణించాలని, ఈ సమావేశంలో కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి జిల్లా సహాయ కార్యదర్శి, డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు,మండల అధ్యక్షులు ఈదునూరి యాకూబ్, జిల్లా ముఖ్య సలహాదారులు కొంగర సూర్య రావు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తాటికాయల యాకయ్య,జిల్లా నాయకులు తడుగుల జనార్ధన్, వీహెచ్పీఎస్ జిల్లా నాయకులు,గారే శ్యామ్ ప్రసాద్, కనుకుర్తి శ్రీను, ఇటికాల సంజీవ, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎడ్ల మహేందర్ రెడ్డి-శిల్ప దంపతులు



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 24:** రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో మార్కండేయ కాలనీ ప్రాంగణం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చినారు అనంతరం తాజా మాజీ సర్పంచ్ఎడ్ల మహేందర్ రెడ్డి –శిల్పా దంపతులు అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో దుర్గాదేవి మండప ఉత్సవ కమిటీ అధ్యక్షులు రుద్ర ఉమాపతి, కమిటీ సభ్యులు కొంపెల్లి ఆనంద్, మిరియాల రాజ్ కుమార్,పున్న వెంకటేష్, పిట్ట మహేందర్ రెడ్డి, ఈడం శ్రీనివాస్, మాడూరి ప్రభాకర్ రావు ఎడ్ల మల్లా రెడ్డి, వరికుప్పల భాస్కర్, వరికుప్పల కాశీరం, మండల నర్సింహా, రమేష్ సింగ్, దిక్షిత్ రెడ్డి,

# ఊరూరా గ్రంధాలయాల స్థాపనే విపంచి ఫౌండేషన్ లక్ష్యం: అనుముల శ్రీనివాస్






**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 24:** వెల్లంకి గ్రామంలో డా.నకిరేకంటి అశోక్ తన ఇంటిలో వేర్పాటు చేసిన "బుద్ధ అంబేద్కర్ గ్రంథాలయము"నకు ఈరోజు విపంచి ఫౌండేషన్ సంస్థ వంద గ్రంథాలను సంస్థ గౌరవ సలహాదారులు విశ్రాంత ఉపాధ్యాయులు అందోజు నాగభూషణము,విపంచి ఫౌండేషన్ చైర్మన్ గ్రామీణ గ్రంథాలయ ఉద్యమకారులు అనుముల శ్రీనివాస్ సంయుక్తంగా బహుకరించారు. "పుస్తక పఠనం పెంపొందించే లక్ష్యంతో తన స్వంత ఇంటిలో గ్రంథాలయం ఏర్పాటు చేసి సమాజానికి విజ్ఞానం అందించాలనే తపనతో డా.నకిరేకంటి అశోక్ పనిచేయడం అభినందనీయమని అందోజు నాగభూషణము అన్నారు. గ్రంథాలయాలు ఏర్పాటు చేసేవారికి విపంచి ఫౌండేషన్ సేకరించిన గ్రంథాలను బహుకరించి ప్రోత్సహిస్తుందని అనుముల శ్రీనివాస్ అన్నారు. పుస్తకాలు అందించి గ్రంథాలయాల ఏర్పాటులో కీలక పాత్ర పోషిస్తున్న విపంచి ఫౌండేషన్ ద్వారా గ్రంథాలను అందుకోవడం నాకు మరింత ప్రోత్సాహం లభించిందని డా.నకిరేకంటి అశోక్ అన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతిష పరిశోధకులు కూరెళ్ళ నరసింహాచారి,వెలకుర్తి చంద్రశేఖర్, ప్రజాగాయకులు నకిరేకంటి సతీష్ పాల్గొన్నారు.

# దంతాలపల్లిలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**తొలి అక్షరం/దంతాలపల్లి సెప్టెంబర్ 24:** మండలం కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర గార్డెన్లో బుధవారం ఎమ్మెల్యే రామ్చందర్ నాయక్ ఆధ్వర్యంలో కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ కల్యాణ లక్ష్మితో పాటు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశామన్నారు డోర్నకల్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బట్టు నాయక్ పిఎసిఎస్ చైర్మన్ రాము తదితరులు పాల్గొన్నారు.

# అనాధలైన పిల్లలకు ఆర్థిక భరోసా

**భవిష్యత్తులో వారికి అండగా ఉంటా : డా. ర్యాకల శ్రీనివాస్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 24:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామానికి చెందిన మైనారిటీ దంపతులు ఎస్కే.అబ్బాస్ బీ, ఆమె భర్త ఎస్కే.జిలానీలు ఇటీవల ఆత్మహత్య చేసుకోగ అనాధలుగా మారిన వారి ముగ్గురు కుమారైలను పరామర్శించి తనవంతు బాధ్యతగా ఆర్థిక సహాయం అందజేసి భవిష్యత్తులో వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామి ఇచ్చిన యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డా.ర్యాకల శ్రీనివాస్. వారితోపాటు మృతుల కుటుంబ సభ్యులు,బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి అన్నపూర్ణ దేవి అలంకరణ



**తొలి అక్షరం/చిన్న గూడూరు సెప్టెంబర్ 24:** చిన్నగూడూరు మండలం లోని గుండంరాజుపల్లి గ్రామంలోని శ్రీ కోదండ రామయ్య దేవాలయంలో నవరాత్రుల్లో భాగంగా అమ్మవారు దుర్గాదేవి మూడవరోజు అన్నపూర్ణ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. గ్రామంలో కనుల పండగ జరిగే ఈ నవరాత్రులు అమ్మవారి అనుగ్రహంతో పాడిపంటలు, పశు సంపదలు, గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని నిత్య పూజలు చేస్తూ అమ్మ వారిని వేడుకుంటున్న భవాని మాలధారులు. వేశారు దుర్గామాత మాల ధారణ ధరించిన భక్తులు జక్కుల శ్రీకాంత్. పొన్నం సాకేత్ మైనేని యాకేష్ పొన్నం నరేష్ పొన్నం సందీప్ పొన్నం సుధాకర్ జక్కుల రాకేష్ జక్కుల సందీప్ తో పాటు 25 మంది మాలాధారణ వేసినట్లు అర్చకులు తెలిపారు

# మూడవరోజు అన్నపూర్ణ దేవిగా అమ్మవారు

**అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు**





**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 24:** కొమ్మాయిగూడెం గ్రామం 3వ రోజు దుర్గదేవి అన్న పూర్ణ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజ పుణ్య వాచనంఅమ్మా వారికి అన్నపూర్ణ దేవి గా పూజలుఅష్టోత్తర శతనామావళి పూజ అర్చనలు అభిషేకాలు నూతన పట్టు వస్త్రాలు ఆభరాణాలు పూలు మాల నిమ్మకాయల దండ కూరగాయల దండలుఘనంగా నిర్వహించారు. అన్న ప్రసాద్ కార్యక్రమంనీ నిర్వహించినవారు వీరమల్ల వెంకటేష్, సురేఖ కుమారుడు ప్రమోద్ గౌడ్ దంపతులు ఆకిటి వెంకటేష్, రేణు శ్రీ దంపతులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులుని కలిసిన నకిరేకంటి మొగులయ్య ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 24:** బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రారావుని మర్యాదపూర్వకంగా కలిసి వారిని సత్కరించి న నకిరేకంటి మొగులయ్య ఎస్సి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డిఅనంతరం వారు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపినారు

## మూడవ రోజు అన్నపూర్ణాదేవి అలంకారం అమ్మవారు: కొండూరు శంకర్ భవాని



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 24:** రామన్నపేట మండలం ఎన్నారం గ్రామంలో మూడవరోజు అన్నపూర్ణ దేవి గా అమ్మవారు అన్నపూర్ణాదేవిగా పూజలు అందుకున్నారుకొండూరు శంకర్ భవాని ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వెల్లపురి నరసింహారావు దంపతులు కుటుంబ సభ్యులు సునీల్ భవాని పరమేష్ భవాని నరేష్ భవాని రమ్య భవాని వసుధ భవాని గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## జీ తెలుగు న్యూస్ ఛానెల్ అచీవర్స్ అవార్డ్ అందుకున్న బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 24:** హైదరాబాదులోని జలవిహార్ లో నిర్వహించిన జీ తెలుగు న్యూస్ ఛానల్ అవార్డ్స్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత పాల్గొన్నారు. ఆలేరు నియోజవర్గ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తూ,ప్రజాసేవే పరమావధిగా ముందుకు వెళ్తున్న బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనితకి జీ న్యూస్ఛానెల్ వారుఅందించిన అచీవర్స్ అవార్డ్ అందుకున్నారు.

## అన్న వితరణ కార్యక్రమం..

**- చేసిన రుద్రవరం భాగ్యమ్మ మల్లేష్ దంపతులు**



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 24:** మూడవరోజు శ్రీ అన్నపూర్ణాదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చినారుభవానీలు గ్రామ పెద్దలు మహిళలు అమ్మవారిని దర్శించుకున్నఅనంతరం రుద్రవరం మల్లేశం భాగ్యమ్మ దంపతులు అన్న వితరణ కార్యక్రమం చేసినారుఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ సభ్యులు భవానీలు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు



# ఆధ్యాత్మికతతోనే శాంతి,ఐక్యత...

- టిడిపి పోలీసు బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు
- లింగారెడ్డి గూడా ఆలయంలో ఆలయ పునర్నిర్మాణం, విగ్రహ పున ప్రతిష్ట
- రెండో రోజున పాలాభిషేకం ప్రత్యేక పూజలు
- అమ్మవారిని అన్నపూర్ణగా మార్చిన రోజున అన్నదానం
- అన్నదాన కార్యక్రమానికి హాజరైన షాద్ నగర్ మీడియా ప్రతినిధులు





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 24:** ఒకవైపు నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు అన్నపూర్ణగా అవతారం ఎత్తింది.. అలాంటి శుభతరుణన ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడెం గ్రామంలో ఆలయ పునర్నిర్మాణం, విగ్రహ పున ప్రతిష్ట సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు అన్నప్రసాద వితరణ ద్వారా గ్రామస్తులందరిని ఒక వేదిక మీదకు తెచ్చారు. రెండవ రోజు పాలాభిషేకం, వాస్తు పూజ తదితర కార్యక్రమాలను కొనసాగాయి. రాజకీయంగా ఎవరు ఏ పార్టీలో ఉన్న గ్రామంలో మాత్రం ప్రతి కార్యక్రమాన్ని కలిసిమెలిసి నిర్వహించుకునే గ్రామస్తులు ఆదర్శవంతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపిటిసి భీష్మ రామకృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బర్ల సత్తయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. బర్ల సత్తయ్య ఆధ్వర్యంలో అన్న వితరణ కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది. మహిళలు, చిన్నారులు భారీ ఎత్తున పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. హనుమాన్ విగ్రహ స్థాపన సందర్భంగా పలువురు నాయకులు దీక్షలు చేపట్టారు. **ఆధ్యాత్మికం ఒక వరం: మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు** ఆధ్యాత్మికత ప్రతి మనిషి జీవితానికి ఒక వరమని, దీనిని ఆచరించిన వాళ్ళు శాంతితో, సమైక్యతతో జీవితం కొనసాగిస్తారని మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతాలు ఏవైనా అందరూ దైవాన్ని పూజిస్తారని, అందరూ ఆధ్యాత్మికతను నమ్ముతారని, అదే ఆ దైవం గొప్పతనమని ఆయన అన్నారు. దైవాన్ని స్వచ్ఛంగా నమ్మి ముందుకు వెళ్లినవారు ఎలాంటి తప్పులు చేయరని ఆయన స్పష్టం చేశారు. గ్రామస్తులందరూ పార్టీలకు అతీతంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషంగా ఉందని అన్నారు. భక్తి వేరు, రాజకీయాలు వేరు.. రాజకీయాలను భక్తితో ముడిపెట్టకూడదని ఇక్కడ దేవుడు మాత్రమే నాయకుడని ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలకు అన్నదాన కార్యక్రమానికి స్థానిక మీడియా ప్రతినిధులు జర్నలిస్టు కేపీ రాఘవేందర్ గౌడ్, రంగనాథ్ నర్సింహారెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి చల్లా మాజీ.ఎంపీపీ .. మాజీ సర్పంచ్ చల్లా మమత శ్రీకాంత్ రెడ్డి.. మాజీ సర్పంచ్ భీష్మ మాధవి రామకృష్ణ.. మాజీ సర్పంచ్ బాలనగర్ నరసింహ గౌడ్.. ఎర్రోళ్ల సుజాత లక్ష్మయ్య.. మాజీ ఎంపిటిసి కందూరి యాదమ్మ అంజయ్య గౌడ్..మాజీ ఉప సర్పంచ్ లు కాటే మల్లేష్ యాదవ్ వట్టెల మల్లేష్ యాదవ్ అప్పన్న గారి భాస్కర్ రెడ్డి రంగంపల్లి రమేష్ గౌడ్.. రంగంపల్లి నారాయణ గౌడ్.. గంటెల శంకరయ్య.. రంగంపల్లి సురేష్ గౌడ్ చిన్న.. దేవగిరి అశోక్.. రంగంపల్లి వెంకటేష్ గౌడ్..రంగంపల్లి సురేష్ గౌడ్.. రంగంపల్లి శశాంక్ గౌడ్.. రంగంపల్లి వీరేశ్ గౌడ్.. షాబాద్ నర్సింలు యాదవ్.. చీపిరి చందు యాదవ్ ..బి.ధనంజయబాలానగర్ శంకరయ్య గౌడ్.. బాలానగర్ యాదయ్య గౌడ్.. బక్కనీ కృష్ణయ్య. బక్కని శ్రీనివాస్ ..మద్దూరి రాజు.. డీలర్ బుచ్చయ్య.. రంగంపల్లి బాలరాజు గౌడ్.. మంగలి మల్లేష్.. ఎర్రోళ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం ధర్నా చేసిన గిరిజన యువకుడు సాయి సిద్దు నాయక్ పై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులు

- నడవ లేని విధంగా కొట్టిన వాడపల్లి పోలీసులు
- సాయి సిద్దును కొత్తపేట తండాలో పరామర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి




**తొలి అక్షరం/మిర్యాలగూడ,సెప్టెంబర్ 24:** నల్గొండ జిల్లా దామరచర్ల మండలం కొత్తపేట తండాకు చెందిన సాయి సిద్దు నాయక్ అనే గిరిజన యువకుడిని వాడపల్లి ఎస్సై మరియు పోలీసులు స్టేషన్లో దారుణంగా కొట్టి థర్డ్ డిగ్రీ ప్రయోగించారని విలేకరుల ముందు వాపోయాడు యూరియా కోసం ధర్నా చేస్తున్న క్రమంలో వాడపల్లి ఎస్సై తనపై చేయి చేసుకొని కారణంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లి అతి దారుణంగా కొట్టారని తన భార్య గర్భవతి అయి ఉండి ఎంత ప్రాధేయపడిన వినకుండా విచక్షణారహితంగా కొట్టారని ఆరోపించాడు కోర్టుకు తీసుకెళ్లే ముందు పెయిన్ కిల్లర్ మందులు ఇచ్చి జడ్జి గారి ముందు ప్రవేశపెట్టారని తెలిపారు పోలీసు దెబ్బలతో గాయపడి నడవలేని స్థితిలో ఉన్న సిద్దు నాయక్ ను బిఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి మరియు ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాజీ ఎమ్మెల్యేలు రవీంద్ర కుమార్ భూపాల్ రెడ్డి భగత్ కుమార్ విజయసింహా రెడ్డి మరియు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ ప్రమర్శించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని ప్రసంగించిన మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆటవిక అరాచక రాజ్యం నడుస్తోందనీ పోలీసులను అడ్డం పెట్టుకొని అరాచక పాలన చేస్తున్న రేవంత్ రెడ్డి .కాంగ్రెస్ నాయకులు చెప్తే అక్రమ కేసులు పెట్టి దాడులు చేస్తున్నారు పోలీసులు.. కొత్తపేట తండా లో యూరియా ధర్నాలో పాల్గొన్నందుకు సాయి సిద్దు అనే గిరిజన యువకుణ్ణి పోలీసులు ఇంతలా కొడతారా ఇంత దారుణం ఉంటుందా విచక్షణ రహితంగా కొడతారా అని ప్రశ్నించారు అసలు దోషులు కాంగ్రెస్ నాయకులు హామీలు ఇచ్చి ఎగొట్టారు కాంగ్రెస్ నాయకులు వాళ్ళను కొట్టాలి సాయి సిద్దును కొట్టిన పోలీసులులపై చర్యలు తీసుకోవాలి అంతే జిల్లా ఎస్పీ పోలీసులను వెనకేసుకొని వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు జిల్లాలో ఎస్పీలు కూడా కాంగ్రెస్ నాయకులు లాగా పని చేస్తున్నారు జిల్లాలో అమాయకులను కేస్లల్లో ఇరికించి కొడుతున్నారు రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోంది యూరియా ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది ఈ ప్రభుత్వం పై తిరుగుబాటు మొదలైంది ఇంత పనికిమాలిన ప్రభుత్వం ఎక్కడ లేదు ఈ జిల్లా లో నే యూరియా కోసం లైన్లో నిలబడి తోపులాట జరిగి గాయపడి ఓ గిరిజన మహిళ చనిపోయింది అయిన సిగ్గు లేదు ప్రభుత్వానికి కాంగ్రెస్ నాయకులు యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారు మిర్యాలగూడలో యూరియా లారీలను పక్కదారి పట్టిస్తున్నారు ఎమ్మెల్యేలే యూరియా దందా చేస్తున్నారు ఇప్పుడు సాయి సిద్దు కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్న మన్నారు ఆ కుటుంబానికి దిక్కేవరనీ పని చేసుకోలేనంత దారుణంగా కొట్టారు పోలీసులను సెస్పెండ్ చేయాలనీ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దుర్గంపూడి నారాయణరెడ్డి చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, బాలాజీ నాయక్ అంగోతు హాతిరాం నాయక్ కుందూరు వీర కోటిరెడ్డి బాబయ్య కుర్ర శ్రీను నాయక్ ధనావత్ ప్రకాష్ నాయక్ శ్రీను నాయక్ లింగా నాయక్ ప్రసాద్ బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# శోభనాద్రిపురం బ్రిడ్జికి ఇరువైపులా సిసి రోడ్డు నిర్మించాలి


- సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం

**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబరు 24:** శోభనాద్రిపురం గ్రామంలో ఆసిఫ్ నహర్ బ్రిడ్జిపై ఇరువైల రోడ్డు నిర్మాణం చేసి ప్రజల సమస్య పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో బ్రిడ్జి వద్ద నిరసన తెలిపి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితంనూతన బ్రిడ్జి నిర్మాణం చేసి ఇరువైపులా సీసీ నిర్మాణం చేయకపోవడంతో పోసిన మట్టి పూర్తిగా కొట్టుకుపోయి రోడ్డు మొత్తం గుంతల మయంగా మారిందని అన్నారు. నూతన బ్రిడ్జి నిర్మాణం చేసినా మళ్లీ పాత బ్రిడ్జి నుండే పోవాల్సి వస్తుందని ప్రమాదకరంగా మూలమలుపు ఉండడంతో ప్రయాణాలు ఇబ్బందిగా మారి ప్రమాదాలు జరుగుతున్నమని అన్నారు. గతం నుండి అధికార యంత్రాంగానికి ప్రజలు విన్నవించినా నిరసన కార్యక్రమాలు చేసినా పట్టించుకోవడంలేదని వెంటనే ప్రజల సమస్య దృష్టిలో పెట్టుకొని ఇరువైపులా సిసి రోడ్డుకు నిధులు విడుదల చేసి రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యురాలు బొడిగ రజిత, శాఖా కార్యదర్శి గోగు లింగస్వామి, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు బొడిగె వెంకటేశం, మాజీ వార్డు సభ్యులు ఎర్ర సాయిలు,జంగిలి కుమార్, ముక్కామల మచ్చగిరి, ఎర్ర బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# కుంటు సాకులు చెబుతున్న పెద్ద సార్లు (మేడాలు) - చర్యలు తీసుకుని అతి పెద్దసార్లు

**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 24:** జీవో ఎంఎస్ నెంబర్. 54, ఎడ్యుకేషన్ (సర్కులర్ V) తేదీ 01.06.2000 ప్రకారం ప్రతి జి హెచ్ ఎం వారానికి 6 పాఠ్యాంశ పిరియడ్స్ మరియు 2 సహా పాఠ్యాంశ పిరియడ్స్ ఖచ్చితముగా బోధన చేయాలి కాని 0.1% మాత్రమే జిహెచ్ఎం లు బోధన చేస్తున్నారు.మిగిలిన వారు కుంటి సాకులు చెపుతూ కాలం వెళ్లదీస్తున్నారు. ఎస్సీఈఆర్టీ నిబంధనల ప్రకారం టైం టేబుల్ తయారు చేయడం లేదు. పై అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. నేను ఎఫ్ఎసి ఎంఈఓ ని కాబట్టి తరగతులు బోధన చేయడం లేదు అని ఒక జిహెచ్ఎం సాకు చెప్పారు. కాని జి హెచ్ ఎం అన్ని నిబంధనలు పాటించి అధనముగా ఎం ఈ ఓ గా పని చేయాలి అని ప్రభుత్వ నిబంధన ఉంది.నేను కాంప్లెక్స్ హెచ్ఎం నీ కాబట్టే తరగతులు బోధన చేయవలసిన బాధ్యత లేదు అని మరో జిహెచ్ఎం చిలుక పలుకులు చెప్పారు. కాని జిహెచ్ఎం లకు ఎన్ని అదనపు బాధ్యతలు ఉన్న జిహెచ్ఎం ల అసలు బాధ్యతలు తప్పక చేయాలి. ఎలాంటి అదనపు బాధ్యత లేని జిహెచ్ఎం లు కూడ బోధన చేయడం లేదు. అన్ని పనులను క్రింది స్థాయి ఉపాధ్యాయులకు ఉద్యోగులకు అప్పజెప్పుతూ జిహెచ్ఎం లు సంతకాలకే పరిమితమైనారు. అతి పెద్ద సార్లు పాఠశాలను సందర్శించినప్పుడు జి హెచ్ ఎం లు బోధన చేస్తున్నారా? ఎస్సీఈఆర్టీ ప్రకారం టైం టేబుల్ చేస్తున్నారా? పాఠ్యాంశాలు , సహ పాఠ్యాంశాలకు తగు ప్రాధాన్యత ఇస్తున్నారా? లాంటి ప్రాముఖ్యత అంశాలు పరిశీలన చేయకపోవడం బాధాకరం. బడి పెద్ద నిబంధనలు పాటించక పోతే ఉపాధ్యాయులను నిబంధనలు పాటించమని ఎలా చెబుతారు అని పౌర సమాజం వపోతుంది. ఇకనైన అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. అప్పుడే ఆదర్శ పాఠశాలలను తయారుచేసిన వారు అవుతారు.



PREPARATION OF THE CLASS ROOM


Each Class should display the following:

1. Timetable – Subject-wise & Teacher-wise
2. Pupils Roll and Attendance
3. Division of Syllabi – Subject-wise and month-wise
4. Proverbs and Moral sayings
5. Code of conduct for pupils
6. Display of TLM (Teaching Learning Material)
7. List of highest achievers – subject-wise to motivate the students to fix their targets to break the previous records
8. Chart showing the House / Squads
9. Talent search chart with the list of students interested/talented in co-curricular activities like songs, dramas, drawing, quiz, debating essay writing, handicrafts etc.

PREPARATION OF HEADMASTER'S ROOM:

The Headmaster's Room should display the following :

1. Pupils Roll and attendance particulars class-wise
2. Time Table – Class-wise and Teacher-wise
3. VII and X classes results for the last five years. List of highest achievers in SSC & VII classes
4. Institution Plan
5. List of PTA and SEC
6. List of Headmasters worked in the school with period
7. List of Inspecting Officers with dates of Inspection
8. Additional responsibilities of teachers i.e., Sanchayika, Consumer club, National Green Core, Cultural activities, Quiz Programmes, Talent Examinations, WE/Craft etc.,
9. Map of School building
10. List of staff members and the sanctioned posts
11. Civil list of Teaching and Non-Teaching Staff with vacancy position
12. List of Schools in the School Complex.



PREPARATION OF THE CLASS ROOM

Each Class should display the following:

1. Timetable – Subject-wise & Teacher-wise
2. Pupils Roll and Attendance
3. Division of Syllabi – Subject-wise and month-wise
4. Proverbs and Moral sayings
5. Code of conduct for pupils
6. Display of TLM (Teaching Learning Material)

PREPARATION OF HEADMASTER'S ROOM:

# 27న మరిపెడలో జరిగే లంబాడీల సభను విజయవంతం చేయండి

**బంజారా బిడ్డలను ఎస్టీ నుంచి తొలగించే కుట్ర ఇది నిచమైన చర్య**

**లంబాడీలపై రాష్ట్ర ప్రభుత్వం, వైఖరి స్పష్టం చేయాలి**

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కాలునాయక్**

**తొలి అక్షరం/మరిపెడ సెప్టెంబర్ 24:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగింపు కుట్రను వ్యతిరేకిస్తూ జరిగే ర్యాలీ సభ విజయవంతం చేయాలని అలాగే తెలంగాణలో కోయ, గోండులకు చెందిన కొద్దిమంది స్వార్థ రాజకీయ నాయకులు తమ రాజకీయ లబ్దికోసం, స్వార్థం కోసం లంబాడీ జాతిపై దుష్ప్రచారం చేస్తూ విషం కక్కుతున్నారని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కాలు నాయక్ అగ్రహం వ్యక్తం చేశారు. . లంబాడీలు అసలు గిరిజనులే కాదంటూ గిరిజన తెగల మధ్య చిచ్చు పెట్టి అశాంతిని రగలిస్తున్నారు. రాజ్యాంగబద్ధంగా ఎస్టీ జాబితాలో ఉన్న లంబాడీలను తొలగించాలంటూ రాజ్యాంగాన్ని ధిక్కరించే పద్ధతిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు కష్టపడి ఈ దేశ ప్రజలకు అందించిన మహోత్తరమైన రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా వీరు వ్యవహరిస్తున్నారని వివరించారు. శాంతి కాముకులైన లంబాడి బిడ్డలు ఏనాడు తమ విచక్షణను కోల్పోయి కోయా గోండు బిడ్డలపై అసహనం వ్యక్తం చేయలేదని. ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పాల్పడలేదాని పేర్కొన్నారు. కోయ గోండు రాజకీయ నాయకులు గతంలో లంబాడిలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని హైకోర్టులో కేసు వేశారు చేశారు అట్టి కేసును హైకోర్టు చట్టబద్ధతలేని వాదనను విచారించలేమని కొట్టివేయడంతో ఈ డిమాండ్ ను కోయ గోండు రాజకీయ నాయకులు వదిలేశారని జైసింగ్ రాథోడ్ పేర్కొన్నారు. కొంతకాలం తర్వాత కొద్దిమంది అగ్రవర్ణ రాజకీయ నాయకుల అండ దండతో సుప్రీంకోర్టులో మరోసారి కేసు వేశారు. ఇది కూడా రాజ్యాంగ విరుద్ధమేనని వివరించారు.



నెహ్రూ నాయక్ మాట్లాడుతూ దేశంలో అన్ని కులాల సామాజిక హోదా ఒకే రకంగా లేదు. కొన్ని బీసీ కులాలు కొన్ని రాష్ట్రాల్లో ఎస్సీలు గాను మరికొన్ని రాష్ట్రాల్లో ఓసీ లుగా ఉన్నారు అదేవిధంగా గిరిజన తెగలు సైతం అన్ని రాష్ట్రాల్లో ఒకే రకంగా లేరు. కొన్ని రాష్ట్రాల్లో ఎస్టీ లోను మరియు ఎస్సీ, బీసీ లోను వారి ప్రాంత సామాజిక సంస్కృతిక హోదాను బట్టి కొనసాగుతున్నారు తెలియజేశారు. దేశం మొత్తం స్వాతంత్ర పూర్వం బ్రిటిష్ పాలనలో ఉంటే, తెలంగాణ మాత్రం నిజాం పాలనలో ఉంది. తెలంగాణ లో ఉన్న లంబాడీలకు వందల సంవత్సరాలు చదువులేదు, ఉపాధి లేదు ముక్యంగా అత్యంత వివక్షతకు దోపిడీకి గురై కులసమజానికి దూరంగా నెట్టివేయబడ్డారు. స్వతంత్రం సిద్ధించే నాటికి తెలంగాణ నిజాం పాలనలోనే సంస్థానంగా ఉంది. కనుక రాజ్యాంగం అమల్లోకి వచ్చే నాటికి తెలంగాణలో ఉన్న కోట్లాది మంది ప్రజల యొక్క సామాజి హోదాపై కేంద్ర ప్రభుత్వం వద్ద గానీ, తెలంగాణ ప్రభుత్వం వద్ద గానీ స్పష్టమైన సమాచారం లేదు. కనుక లంబాడీలు ఎస్టీ జాబితాలోకి చేర్చడంలో జాప్యజరిగిందన్నారు. రాజ్యాంగ సూత్రాలను అనగా ఆర్టికల్ 342 అనుసరించి మాత్రమే లంబాడీలు ఎస్టీ జాబితాలో నాటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేర్చాయి అంతకు ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కమిటీలు వేసి నిర్ధారించిన తర్వాతనే పార్లమెంట్ బిల్లు అమెండ్మెంట్ ద్వారా లంబాడీలకు ఎస్టీ హోదా దక్కింది. **ఎస్టీ హోదా ను కాపాడుకుందాం** తెలంగాణలో 45 లక్షల వరకు ఉన్న లంబాడి గిరిజనులు అన్ని రంగాల్లో వెనుకపడున్నారు. అక్షరాస్యతలో 30 శాతానికి మించి లేరు. విద్యా ఉపాధిలో లో 6శాతం లోపే ఉన్నారు, మెజార్టీ తండాలకు నేటికి ప్రాథమిక పాఠశాలలు, హాస్పిటల్స్, అంగన్ వాడి కేంద్రాలు లేని లేవు, మెజార్టీ లంబాడి బిడ్డలకు పక్క గృహాలు లేవు. తండాల్లో అంతర్గత రోడ్లు మురికి కాలలు అసలే లేవు. నేటికిని లంబాడి బిడ్డలు ఇతర వర్గాల చేతిలో మోసాలకు వివక్షతకు దోపిడికి గురవుతూనే ఉన్నారు. ఇలాంటి పరిస్థితులలో లంబాడీలు ఎస్టీ హోదాను కోల్పోతే భవిష్యత్తు ఆగామ్య గోచరమే అవుతుంది. కనుక లంబాడీల ఎస్టి హోదాను కచ్చితంగా కాపాడుకునేందుకు ప్రతి లంబాడి బిడ్డ శాంతియుత మార్గంలో ప్రతి తండా నుండి అత్యధికంగా తరలివచ్చి 27న జరిగే శాంతి రాలిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రతి గీత కార్మికుడికి 2 లక్షల రూపాయల సబ్సిడీ రుణం ఇవ్వాలి



**గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కేటాయించాలి**

**కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 24:** తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత వృత్తి చేస్తున్న ప్రతి గీత కార్మికుడి కుటుంబానికి రెండు లక్షల రూపాయల సబ్సిడీ రుణం అందించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలా గాని జయరాములు రాష్ట్ర ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. తేదీ:24.09.2025 బుధవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని తిమ్మాపూరం ఎక్స్ రోడ్డు వద్ద గల పీఎస్ గార్డెన్లో కల్లుగీత కార్మిక సంఘం మండల నాలుగో మహాసభ స్థానిక సొసైటీ అధ్యక్షులు పంజాల నరసయ్య గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన జయరాములు మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని వారి సంక్షేమానికి ప్రభుత్వం 5000 కోట్లు రూపాయలు కేటాయించి ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయల సబ్సిడీ రుణం అందించడం వల్ల వారి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. అదేవిధంగా కల్లుగీత వృత్తి ప్రమాదకరమైన వృత్తి అని తెలిసినా కల్లుగీత వృత్తిని గీత కార్మికులు గత్యంతరం లేని



పరిస్థితుల్లో కొనసాగిస్తున్నారని ఈ వృత్తికి ప్రభుత్వం రక్షణ కల్పించి ఆధునీకరించి ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో కల్లుగీత కార్మికుల సంక్షేమానికి పనిచేస్తలేదని గీత కార్మికులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని తమ ఎన్నికలలో ఉపయోగించుకొని ప్రభుత్వాలుగా మారిన తర్వాత మర్చిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయాన్ని గీత కార్మికులు గుర్తించి వారి సమస్యల పరిష్కారం కోసం చైతన్యవంతమై అమర వీరులు ఇచ్చిన స్ఫూర్తితో ఉద్యమాల ద్వారానే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని భావించి ఉద్యమాలలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని ఉద్యమాలను చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ మహాసభకు హాజరైన జిల్లా అధ్యక్షులు రాగీర్ కృష్ణయ్య మాట్లాడుతూ జిల్లాలో వృత్తి చేస్తున్న గీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచలు అందించాలని, జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియాలకు నిధులు విడుదల చేసి బాధిత కుటుంబాలకు అందించాలని, నందనంలో నీరా తాటి ఈత ఉత్పత్తుల శిక్షణ కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని, గీత కార్మికులకు ఇస్తామన్న పెన్షన్ 4000 రూపాయలు ఇవ్వాలని, ప్రతి గీత కార్మికుడికి మోటార్ సైకిల్ ఇవ్వాలని, ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి కేటాయించి నీటి వసతి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. వైన్ షాపులలో 15% నుండి 25 శాతానికి కేటాయించి అట్టి షాపులను గీత సొసైటీలకు అందించాలని కోరారు. ఈ మహాసభలో స్థానిక తాజామాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, సంఘం రాష్ట్ర నాయకులు బీస్ చందర్ గౌడ్, రంగ సత్యనారాయణ గౌడ్, సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దూపటి వెంకటేష్, జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు మల్లేశం, నూతనంగా ఎన్నికైన మండల గౌరవ అధ్యక్షులు పంజాల నరసయ్య గౌడ్, మండల అధ్యక్షుడు గడ్డం దశరథ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు పోన్నగాని జహాంగిర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గుండెగాని ఐలయ్య గౌడ్, కోశాధికారి ఎరుకల పాపయ్య గౌడ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మండలంలోని అన్ని గ్రామాల సొసైటీ అధ్యక్షులు, పెద్ద సంఖ్యలో గీతకార్మికులు, పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజెఎఫ్.. వార్ వన్ సైడే..



**షాద్ నగర్ ఐజేయూ నుంచి టిడబ్ల్యూజేఎఫ్ లో చేరికలు..**

**జిల్లా మహాసభలకు ముస్తాబవుతున్న జర్నలిస్ట్ ఫెడరేషన్ సైన్యం..**

**దేవి గ్రాండ్‌లో షాద్ నగర్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సమావేశం**

**జర్నలిస్టుల ఐక్యతను చాటుదాం సమస్యలు పరిష్కరించుకుందాం అని పిలుపు**

**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 24:** వారు వన్ సైడ్ గా మారింది.. షాద్ నగర్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఐజేయును వీడి పెద్ద ఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని దేవి గ్రాండ్ లో బుధవారం జరిగిన ప్రత్యేక సమావేశంలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులందరూ సమావేశమై మాట్లాడారు. ఈనెల 26వ తేదీన శుక్రవారం జరగాల్సిన జిల్లా మహాసభలను జయప్రదం చేసేందుకు



కార్యాచరణ రూపొందించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి జర్నలిస్టులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. **ఐజెయూ నుండి టిడబ్ల్యూజేఎఫ్‌లోకి,,,** షాద్ నగర్ లో బుధవారం జరిగిన టిడబ్ల్యూజేఎఫ్ సమావేశంలో పలువురు ఐజయుం నుండి స్టూడియో 18 శ్రీనివాస్, 6టీవీ విష్ణు, ఖాజా సోహేల్, శ్రీకాంత్, ఆవుల రమేష్, మల్లేష్, మురళి, షకీల్, రియాజ్ తదితరులు టిడబ్ల్యూజేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా సీనియర్ నాయకులు ఖాజాపాషా (లడ్డు), రాకేష్, చందు, ఆంజనేయులు గౌడ్, సాయినాథ్ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో సంఘంలో చేరారు. వారిని సంఘంలోకి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. **కలిసికట్టుగా శ్రమిద్దాం..** షాద్ నగర్ నియోజకవర్గంలో చిన్న పెద్ద తేడా లేకుండా ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో పనిచేస్తూ జర్నలిస్టు వృత్తికి వన్నె తీసుకురావాలని ఎలక్ట్రానిక్ మీడియా సీనియర్ నాయకులు ఖాజాపాషా (లడ్డు) పిలుపునిచ్చారు. సీనియర్ జర్నలిస్టు రాకేష్ మాట్లాడుతూ టీడబ్ల్యూజేఎఫ్ వార్ వన్ సైడే అని ప్రకటించారు. మరో సీనియర్ జర్నలిస్టు మొయిజ్ మాట్లాడుతూ ఐక్యమత్యంతో కొనసాగినప్పుడే సమస్య పరిష్కారం సులువు అవుతుందని అన్నారు. బి ఆర్ కే చందు మాట్లాడుతూ.. ఐక్యమత్యంతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఇంతకుముందు ఒక లెక్క ఇప్పుడు మరో లెక్క అని జర్నలిస్టులు చైతన్యం అయ్యారని నియోజకవర్గంలో టీ డబ్ల్యూ సంఘటితంగా ముందుకు కొనసాగుతామని చందు అన్నారు. సాయినాథ్ రెడ్డి మాట్లాడుతూ.. టిడబ్ల్యూజేఎఫ్ ఐక్యత వర్ధిల్లాలని నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా మెజార్టీ స్థాయిలో టిడబ్ల్యూజేఎఫ్ పూర్తిస్థాయిలో జర్నలిస్టుల ఆధిపత్యాన్ని ప్రదర్శించబోతుందని కొందరికి ఇది కనువిప్పు మేలుకొలుపు అవుతుందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా టీ డబ్ల్యూ ముందుకు సాగుతుందని అన్నారు. స్టూడియో ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. టిడబ్ల్యూజేఎఫ్ నాయకత్వం ఎదురులేకుండా వర్ధిల్లుతుందని జర్నలిస్టులు అందరూ ఒకటైతే వార్ వన్ సైడ్ అని అన్నారు. పోలీసు నిఘా కృష్ణ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం టి డబ్ల్యూ జేఎఫ్ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు చేస్తామని ప్రకటించారు. ఈనెల 26న కందుకూరు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఖాజా సోహెల్ మాట్లాడుతూ.. అజయ్ నుండి రాజీనామా చేసి తామందరం టీ డబ్ల్యూ యూనియన్ లోకి చేరామని ఇది ఎంత సంతోషకరమని వారు పేర్కొన్నారు. ఏళ్ల తరబడి పనిచేసిన సముచిత ప్రాధాన్యత ఇవ్వకపోవడం సభ్యులకు విలువ ఇవ్వకపోవడం లాంటి సంఘటనలు తనను చాలా బాధించాయని ఖాజా సోహెల్ తెలిపారు. యూనియన్లోకి ఆహ్వానించినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ఖాజాపాషా జీ తెలుగు, మష్ఫందర్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, రాకేష్ రాజ్ న్యూస్, సాయి ఆర్ టీవీ, ఖాజా సొహైల్ వి5, శ్రీను స్టూడియో 18, విష్ణు 6టీవీ, మొయిజ్ మహా న్యూస్, కృష్ణ పోలీస్ నిఘా, రమేష్ ప్రజా వాణి, శ్రీకాంత్ టైమ్స్ 24, షకీల్ డెక్కన్9, రియాజ్, న్యూస్,మల్లేష్ A1,మురళి D9 న్యూస్, ఇక్బాల్ సిటీ న్యూస్, 3టీ టీవీ జగన్, రవి తేజ, మోజో టీవీ, పాల్గొన్నారు..

## విశ్వంలో ధర్మాన్ని కాపాడే, భగవంతుని శక్తి స్వరూపిణిగా దుర్గామాతని భావిస్తాం

**శరన్నవరాత్రులలో భాగంగా వెంకమ్మగూడ లో దుర్గమాత పూజా,అన్నప్రసాద కార్యక్రమం: పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 24:** విశ్వంలో ధర్మాన్ని, నైతిక క్రమాన్ని కాపాడే శక్తిగా, భగవంతుని శక్తి స్వరూపిణిగా దుర్గమాతని భావిస్తామని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలంలోని వెంకమ్మ గూడ గ్రామంలో అమ్మవారి శరన్నవరాత్రులలో భాగంగా దుర్గ మాత మండపంలో ఏర్పాటు చేసిన పూజా, అన్నప్రసాద కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. పిఎసిఎస్ చైర్మన్ గొల్లపల్లి అశోక్ మాజీ చైర్మన్ మామిళ విట్టల్, బీఆర్ఎస్ నాయకులు బండ మల్లేష్, గుండాల శ్రీను, వేణు సమూలయ్య, జాలగూడెం శ్రీశైలం, బంటారం మల్లేష్ గౌడ్, వెంకటేష్, జంగయ్య, కుమ్మరి రాజు, అనిల్, శ్రీకాంత్, మల్లేష్ పాల్గొన్నారు.

## పోషకాహారం వాటి ప్రాముఖ్యత కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

**సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ సమాచార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు**

**పాల్గొన్న డిడబ్ల్యుఓ కృష్ణకుమారి, సిడిపిఓ రేఖల మమత, డాక్టర్లు, అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు**






**తొలి అక్షరం/మిర్యాలగూడ, సెప్టెంబర్ 24:** మిర్యాలగూడ గవర్నమెంట్ కళాశాల యందు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ సమాచారమంత్రిత్వ శాఖ నల్లగొండ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషకాహారం వాటి ప్రాముఖ్యత గురించి ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ పోషకాహారం సమతుల్యమైన ఆహారం తీసుకోవాలని అన్నారు. జంక్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్, కెమికల్ వేసిన పదార్థాలు తినవద్దని సూచించారు. అనంతరం అంగన్వాడి టీచర్స్ ప్రదర్శించిన బతుకమ్మలు, స్టాళ్లను పరిశీలించారు, సిరి ధాన్యాలతో చేసిన వంటలను, స్వయంగా తిన్నారు. బధిరుల పాఠశాల విద్యార్థుల కు. బహుమతులు. ప్రధానం చేశారు. అంగన్వాడీ టీచర్లకు కూడా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ కృష్ణకుమారి, సిడిపిఓ రేఖల మమత, డాక్టర్సు, అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు

## హెడ్లైన్ విల్లోవుడ్ నూతన ఉత్పాదకాల ఆవిష్కరణ

**తొలి అక్షరం/నంద్యాల:** విల్లోవుడ్ కెమికల్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా బిజినెస్ పార్టనర్స్ సదస్సు ఘనంగా జరిగింది ఈ సందర్భంగా ఇండియా బిజినెస్ హెడ్ ఎస్ బి వి ఆర్ ప్రసాద్ , సౌత్ ఇండియా బిజినెస్ హెడ్ ఎస్ మైత్రి కుమార్ , సీనియర్ జోనల్ మేనేజర్ సురేష్ గౌడ్ మాట్లాడుతూ డీలర్ల సహాయ సహకారంతో కంపెనీ అనేక విజయాలు సాధించిందని భవిష్యత్తులో ఇలాగే సహకారం అంది ఇవ్వాలని కోరుతూ అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ అందరు కలిసి కొత్త ఉత్పాదనలు డాక్టర్ వెలాక్స్ , అబాక్సీ, టపెక్స్ 369 గురించి వివరించారు. డిప్యూటీ జోనల్ మేనేజర్ రవీంద్రారెడ్డి, ఆర్ ఎం శ్రీనివాసులు మరియు నంద్యాల టీం పాల్గొన్నారు

# రాఘవేంద్ర కాలనీలో ఘనంగా దుర్గ్గామాత నవరాత్రి ఉత్సవాలు

### మూడవరోజు అన్నపూర్ణాదేవిగా దర్శనం ఇచ్చిన దుర్గ్గామాత

### అమ్మవారిని దర్శించుకున్న షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ, సీఐ విజయ్ కుమార్

### దర్శనానంతరం శాలువాలతో సన్మానించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వావిలాల సుజీవన్







**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 24:** శరన్నవరాత్రులలో భాగంగా ఒక్కొక్క రోజు ఒక్కొక్క అవతారంలో అమ్మలగన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ దుర్గమ్మ ఈ నవరాత్రుల వేళ.. వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తారు. అలాంటి వేళ.. అమ్మ వారిని దర్శించుకుంటే శుభాలు కలుగుతాయంటారు. ప్రతి ఏటా నవరాత్రులు తొమ్మిది రోజులు పాటు జరుపుతారు.. నవరాత్రులలో భాగంగా అమ్మవారు ఒక్కొక్క రోజు ఒక్కొక్క రూపంలో దర్శనమిస్తారు. అయితే మూడో రోజు అమ్మవారు అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చారు. ఈ రూపంలో అమ్మవారు.. శక్తి, సంపదతోపాటు ఆహారానికి ప్రతీకగా భావిస్తారు. అమ్మ వారికి కొబ్బరి అన్నం నైవేద్యంగా సమర్పిస్తారు. అలాగే అన్నం, నెయ్యి, కూరగాయలతో చేసిన భోజనం, లడ్డూ, గారెలు, పులిహోర నైవేద్యంగా పెడతారు. అయితే గత 20 సంవత్సరాలుగా దుర్గ్గాదేవి నవరాత్రులను ఘనంగా నిర్వహిస్తూ అమ్మవారి కరుణాకటాక్షాలను పొందుతున్నారు షాద్ నగర్ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మరియు మాజీ వార్డ్ కౌన్సిలర్ వావిలాల సుజీవన్ అమ్మవారి నవరాత్రుల్లో భాగంగా ఈరోజు షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ మరియు షాద్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం అనంతరం ఏసిపి లక్ష్మీనారాయణకు, మరియు సీఐ విజయకుమార్ కు అమ్మవారి సన్నిధిలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బావిలాల సుజీవన్ మాట్లాడుతూ అమ్మవారి కరుణాకటాక్షాలు ఏసీపీ లక్ష్మీనారాయణ, సీఐ విజయకుమార్ కుటుంబాలపై ఎల్లవేళలా ఉండాలని ప్రముఖ అర్చకుడు రాజశేఖర్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించి వారికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసిపి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు పట్టణంలో ఘనంగా జరుగుతాయని ఎక్కడ ఏ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరగాలని కోరుకుంటున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా చూసుకోవాలని ఎవరైనా అనుమానాస్పద స్థితిలో సంచరిస్తున్నట్లు అనుమానం వస్తే తమకు తెలియజేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో దామోదర్ యాదవ్, రాయికల్ శ్రీనివాస్, %జ% రమేష్, మంతెన రమేష్, అన్నయ్య,నెహ్రూ,వంశీ, చేతన్,సాయి, బబ్లూ, సల్మాన్, షోయబ్ మరియు పలువురు భక్తులు కాలనీ మహిళా మణులు, కాలనీవాసులు, యువకులు పాల్గొన్నారు.

# డిపిఆర్ఓను మర్యాదపూర్వకంగా కలిసిన తొలి అక్షరం బ్యూరో సాంబ పస్తం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో,తొర్రూరు ప్రతినిధి(సాంబ పస్తం),సెప్టెంబర్24:**

హనుమకొండ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై 'తొలి అక్షరం' దినపత్రిక రాష్ట్ర బ్యూరో సీనియర్ జర్నలిస్ట్ సాంబ పస్తం బుధవారం జిల్లా పౌరసంబంధాల అధికారి (డిపిఆర్ఓ) భానుప్రసాద్‌తో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన సవాళ్లపై ఫలవంతమైన చర్చ జరిగింది.ఈ సందర్భంగా సాంబ పస్తం మాట్లాడుతూ.... క్షేత్రస్థాయిలో వార్తా సేకరణలో జర్నలిస్టులు ఎదుర్కొం టున్న ఇబ్బందులను డిపిఆర్ఓ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా, ప్రభుత్వ సంక్షేమ పథకాలైన హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ల మంజూరులో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ వాటిని వెంటనే అందజేయాలని కోరారు. దీర్ఘకాలంగా సేవలందిస్తున్న సీనియర్ జర్నలిస్టులకు పింఛను సౌకర్యం కల్పించే విషయంపై ప్రభుత్వం దృష్టి సారించేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, జర్నలిస్టులపై దాడులు పెరిగిపోతున్నాయని, వారి భద్రతకు భరోసా కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన నొక్కి చెప్పారు.వృత్తిపరమైన విధుల్లో భాగంగా ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.తొలి అక్షరం దిన పత్రిక రాష్ట్ర బ్యూరో సాంబ లేవనెత్తిన సమస్యలపై డిపిఆర్ఓ భానుప్రసాద్ సానుకూలంగా స్పందిం చారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం, జర్నలిస్టుల మధ్య వారధిగా ఉంటూ, వారి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి తోడ్పడతానని భరోసా ఇచ్చారు. ఈ సమావేశం జిల్లాలోని జర్నలిస్టు వర్గాలలో కొత్త ఆశలను రేకెత్తించింది.

# ప్రభుత్వ విద్యతో అద్భుత ప్రతిభ

- కృషి ముందు పేదరికం తలవంచింది
- పేదింటి బిడ్డ వైద్య కలను నెరవేర్చుకున్న స్ఫూర్తి గాథ
- బాబాయే స్ఫూర్తి
- నెరవేరిన తాతల కల గ్రామానికి గర్వకారణం
- ఉత్తమ డాక్టర్ కావడమే కొండపల్లి దుర్గ్గాప్రసాద్ లక్ష్యం

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి(సాంబ పస్తం),సెప్టెంబర్24:** కృషి ముందు పేదరికం తలవంచింది ప్రభుత్వ గురుకులంలో చదివి, తొలి ప్రయత్నంలోనే కాకతీయ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించిన కొండపల్లి దుర్గ్గాప్రసాద్ విజయ ప్రస్థానం. యాదాద్రి భువనగిరి జిల్లాలోని సుద్దాల అనే చిన్న గ్రామంలో ఓ నిరుపేద బేడ బుడగ జంగం కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. ఆ కుటుంబానికి చెందిన కొండపల్లి దుర్గ్గాప్రసాద్, తన కృషి, పట్టుదలతో ప్రతిష్టాత్మక కాకతీయ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించి, ఎందరికో ఆదర్శంగా నిలిచాడు. పెద్ద చదువులు పేదింటి బిడ్డలకు భారం కాదని, బలమైన సంకల్పం ఉంటే ఎలాంటి శిఖరాన్నైనా అధిరోహించవచ్చని నిరూపించాడు. **బాబాయే స్ఫూర్తి... వైద్యుడే లక్ష్యం:** దుర్గ్గాప్రసాద్ విజయం వెనుక అతని బాబాయ్, ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ కొండపల్లి స్వామి (డాక్టర్ న్యూరో) స్ఫూర్తి ఎంతగానో ఉంది. చిన్నప్పటి నుంచి తన బాబాయ్‌ను చూస్తూ పెరిగిన దుర్గ్గాప్రసాద్, ఆయనలాగే ఉన్నతమైన వైద్యుడిగా ఎదగాలని, ప్రజలకు సేవ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఆ లక్ష్యమే అతడిని రేయింబవళ్లు కష్టపడి చదివేలా చేసింది. **ప్రభుత్వ విద్యతో అద్భుత ప్రతిభ:** డబ్బు లేకుంటే మంచి చదువులు చదవలేమనే అపోహను దుర్గ్గాప్రసాద్ పటాపంచలు చేశాడు. గౌలిదొడ్డిలోని ప్రభుత్వ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి, బీఐపీసీలో 1000 మార్కులకు గాను 980 మార్కులు సాధించి తన ప్రతిభను చాటాడు. అంతేకాకుండా, మొదటి ప్రయత్నంలోనే నీట్ లో అత్యుత్తమ ర్యాంక్ సాధించి కాకతీయ మెడికల్ కాలేజీలో సీటు సంపాదించడం అతని అంకితభావానికి, పట్టుదలకు నిదర్శనం. **నెరవేరిన తాత-నానమ్మల కల... గ్రామానికి గర్వకారణం:** మా మనవడు పెద్ద డాక్టర్ కావాలి అని కలలుగన్న తాత, నానమ్మల ఆశయాన్ని దుర్గ్గాప్రసాద్ నిజం చేశాడు. కొడుకు చదువు కోసం తల్లిదండ్రులు కొండపల్లి మౌలాలి, సొక్కమ్మ పడిన కష్టానికి తగిన ప్రతిఫలం లభించింది. తమ కుటుంబం నుంచి రెండో డాక్టర్ రావడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఈ శుభవార్త తెలియగానే సుద్దాల గ్రామ ప్రజలు, బంధుమిత్రులు దుర్గ్గాప్రసాద్‌ను అభినందనలతో ముంచెత్తారు. **ఉత్తమ డాక్టర్ కావడమే నా అంతిమ లక్ష్యం:** ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో చదివినా పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు అని దుర్గ్గాప్రసాద్ ధీమాగా చెబుతున్నాడు.అతని ప్రయాణం, ఆర్థిక పరిస్థితులు లక్ష్యానికి అడ్డుకావని, అకుంఠిత దీక్ష ఉంటే విజయం తథ్యమని నేటి యువతకు ఒక గొప్ప సందేశాన్ని ఇస్తుంది.



# వరంగల్ పోలీస్ కమిషనరేట్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**తొలి అక్షరం/హన్మకొండ,సెప్టెంబర్ 24:** బతుకమ్మ వేడుకలను వరంగల్ పోలీస్ కమిషన రేట్ బతుకమ్మ వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో బుధవారం ఘనంగా నిర్వహించారు. పోలీస్ పర్యట మైదానంలో ఏర్పాటు చేసిన ఈ కార్య క్రమానికి కమిషనర్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీస్ అధికారులు, పరి పాలన సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులు హాజరైన ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతిసింగ్ సతీమణి డాక్టర్ దీప్తి మరియు కుమార్తెతో కలిసి ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మహిళ పోలీస్ సిబ్బందితో కలిసి బతుకమ్మ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొని, తోటి సిబ్బందిని ఉత్సాహపరుస్తూ పోలీస్ కమిషనర్ బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ బతుకమ్మలకు వరంగల్ పోలీస్ కమిషనర్ దంపతులు చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిపి అంకిత్ కుమార్, అడిషనల్ డీసీపీలు రవి సురేష్ కుమార్, శ్రీనివాస్, ఏసీపీలు నాగయ్య, అంతయ్య, సురేంద్ర, ఆర్. ఐలు సతీష్, చంద్రశేఖర్, స్పర్శన్ రాజ్, శ్రీధర్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భూ భారతి దరఖాస్తుల పరిష్కారాన్ని మరింత వేగవంతం చేయాలి


- హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి



**తొలి అక్షరం/హన్మకొండ,సెప్టెంబర్ 24:** భూ భారతి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా భూ భారతి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు, ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులను పరిష్కరిం చారు, ఇంకా ఎన్ని దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉందనే వివరాలను తహసీల్దార్ చల్లా ప్రసాద్, ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూ భారతి దరఖాస్తులపై నిబంధనల మేరకు విచారణ చేసి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. నాయబ్ తహసిల్దార్ రహీం పాషా, గిర్ధావర్ రాజేంద్ర ప్రసాద్, ఇతర రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# రాష్ట్రస్థాయి జట్టులో మన జిల్లా క్రీడాకారులు స్థానం సంపాదించాలి





### మహబూబాబాద్ జిల్లా జట్లు విజేతలుగా నిలవాలి...

### కురవి వీరన్న ఆలయంలో జిల్లా జట్ల ప్రత్యేకపూజలు

### టియుడబ్ల్యూజే (ఐజేయు)మహబూబాద్ జిల్లా అధ్యక్షులు చిత్తనూరి సిహెచ్ శ్రీనివాస్

**తొలి అక్షరం/కురవి సెప్టెంబర్ 24:** రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలలో మహబూబాబాద్ జిల్లా జట్లు విజేతలుగా నిలవాలని, మన జిల్లా క్రీడాకారులు రాష్ట్రజట్టులో మంచి స్థానాలను సాదించాలని టియుడబ్ల్యుజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా బాలుర, బాలికల కబడ్డీ సబ్ జూనియర్ జట్ల కోచింగ్ క్యాంప్ కురవిలో ముగిసింది. ఈ.. సందర్భంగా కురవిలోని శ్రీభద్రకాళిసమేత వీరభద్రస్వామివారి ఆలయంలో బుదవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా జట్లు మంచి ఫలితాలు సాధించాలని అర్చకులు ఆశీస్సులు అందజేసారు. అనంతరం టియుడబ్ల్యూజే( ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ... మట్టిలో మాణిక్యాలను వెలికితీసినట్లుగా, గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను వెలికితీసి, మెరుగైన శిక్షణను అందించి, రాష్ట్రస్థాయి పోటీలకు తీసుకువెళుతున్న మహబూబాబాద్ జిల్లా కబడ్డి అసోసియేషన్ ను ప్రత్యేకంగా అభినందించారు. మీ..కృషి ఫలితంగా అనేకమందికి ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని, శ్రమను, ఆర్థిక భారాన్ని లెక్కచేయకుండా కబడ్డీ అసోసియేషన్ చేస్తున్న కృషిని ప్రతిఒక్కరూ అభినందించి తీరాల్సిందే అన్నారు. భవిష్యత్తులో మరిన్ని మంచి క్రీడాకార్యక్రమాలు కురవి మండలకేంద్రం వేదిక కావాలని కోరారు. రాష్ట్రస్థాయి జట్టులో మన జిల్లా క్రీడాకారులు స్థానం సంపాదించాలని, వారిని ఘనంగా సన్మానించుకుందా మని శ్రీనివాస్ అన్నారు. రెండు జట్ల నుంచి 28 మంది బాల, బాలికలు నిజామాబాద్ జిల్లా మక్తల్ లో జరుగుతున్న రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలకు కురవి వీరన్న ఆశీస్సులు తీసుకుని బయలుదేరారు. కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సంద వీరన్న, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు గుమ్మళ్ళ సురేందర్, మేక దామోదర్ రెడ్డి, కోచ్ లు నూకల అన్వేష్, అఖిల్, వ్యాయామ ఉపాధ్యాయులు చాంప్లానాయక్, అనీల్ పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరలను రాష్ట్ర మహిళలందరికీ ఇవ్వాలి

### ప్రజలకు అందించే ప్రతి పథకంలో కోతలు పెట్టటం మంచిది కాదు

### నేదునూరి జ్యోతి రాష్ట్ర సిపిఐ కార్యవర్గ సభ్యులు మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**తొలి అక్షరం/హన్మకొండ,సెప్టెంబర్ 24:** రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ సందర్భంగా బతుకమ్మ కానుకగా మహిళలకు ఇస్తున్న చీరలను, తెల ంగాణలోని మహి ళలందరికీ ఇచ్చి గౌరవించాలని నేదునూరి జ్యోతి మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు హసన్ పర్తి మండల కేంద్రంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కేవలం మహిళా పొదుపు సంఘాల సభ్యులకు మాత్రమే చీరలను పంపిణీ చేస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోందని, ఇది ఎంత మాత్రం మంచిది కాదని కొంతమంది మహిళలకు ఇచ్చి, మహిళలకు ఇవ్వకుండా ఉండటం ఒక రకంగా వారిని అవమానించటమేనని నేదునూరి జ్యోతి అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తన తప్పిదాన్ని గుర్తించి, రాష్ట్రం లోని మహిళలందరికీ దసరా కానుకగా చీరలను పంపిణీ చేయాలని కోరారు. కొంతమందికి ఇస్తే లాభం కంటే ప్రభుత్వానికి నష్టం ఎక్కువ జరుగుతుందని ఈ విషయాన్ని పాలకులు గుర్తించాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో దొమ్మాటి ప్రవీణ్ కుమార్, కౌసల్య, రమా, అక్షయ, తదితరులు పాల్గొన్నారు.